RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 122 పేజీలు: 08 గురువారం16అక్టోబర్2025



# జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

ప్రజా గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీల మధ్య జరిగే ఎన్నిక కాదు.. పదేండ్ల అభివృద్ధి పాలనకు, రెండేండ్ల అరాచక పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక అని అన్నారు. పదేళ్ల రైతుబంధు పాలనకు, రెండు సంవత్సరాల రాక్షస పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక అని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో ఆడబిడ్డ గెలుపు కోసం రాష్ట్రంలోని కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురుచూస్తున్నారు. ఈమె గెలుపుతోనైనా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.2500 ఇస్తుందని ఆశిస్తున్నారని అన్నారు.మరోసారి రాష్ట్రంలో గులాబీ పార్టీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ నుంచే ప్రారంభం కాబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు



## దొంతి మాధవరెడ్డికి సీఎం పరామర్శ

ప్రజా గొంతుక డెస్క్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. హన్మకొండలోని పీజీఆర్ గార్డెన్ లో బుధవారం జరిగిన ఎమ్మెల్యే తల్లి కాంతమ్మ దశదిన కర్మకు ఆయన హాజరయ్యారు.



## తమిళనాడులో హిందీ భాషపై నిషేధం..?

ప్రజా గొంతుక డెస్క్ ద్విభాషా విధానానికే తమిళనాడు కట్టుబడి ఉందని సిఎం స్టాలిన్ పలుమార్లు స్పష్టం చేశారు. అసెంబ్లీలో తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో తమిళనాడులో పూర్తిగా హిందీ భాషను నిషేధించే లక్ష్యంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హిందీ భాషను నిషేధిస్తూ అసెంబ్లీలో స్టాలిన్ ప్రభుత్వం ఓ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది.

## క్యాన్సర్‌కు చెక్ పెట్టిన సైంటిస్టులు

ప్రజా గొంతుక డెస్క్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు క్యాన్సర్ రాకముందే దాన్ని నాశనం చేసే ఒక 'సూపర్ వ్యాక్సిన్'ను అభివృద్ధి చేశారు. ఎలుకలపై జరిపిన ప్రయోగాల్లో ఈ వ్యాక్సిన్ ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిరోధించడంలో విజయవంతమైంది.ప్రత్యేక రోగనిరోధక శక్తిని పెంచే ఫార్ములాతో పనిచేసే ఈ వ్యాక్సిన్, క్యాన్సర్ కణాలను కణితులుగా పెరగకముందే గుర్తించి నాశనం చేయడంలో సహాయపడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. అయితే, ఈ పరిశోధన ఇంకా ప్రారంభ దశలోనే ఉందని, మానవ పరీక్షలు జరగాల్సి ఉందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.





## నామినేషన్ వేసిన తేజస్వి యాదవ్..

ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రీయ జనతాదల్ నాయకుడు తేజస్వి యాదవ్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. హాజీపూర్‌లోని రఘోపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఆయన..రాఘోపూర్ నుంచి వరుసగా రెండు సార్లు గెలిచిన తేజస్వి హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విల్లూరుతున్నారు. మాజీ సీఎంలయిన తేజస్వి తల్లిదండ్రులు లాలూ ప్రసాద్, రబ్రీ దేవికూడా గతంలో ఇదే నియోజకవర్గం నుంచి విజయం సాధించారు.

## ప్రజలే నా గురువులు..

ప్రజా గొంతుక డెస్క్ నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని కల్వకుంట్ల కవిత చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

గురువారం16అక్టోబర్2025



# రంగారెడ్డి కో-కో జట్టులో ఇన్ఫెంట్ జీజస్ విద్యార్థినుల ఎంపిక

## అక్షయ, దీక్షిత ప్రతిభకు ప్రిన్సిపాల్, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ అభినందనలు

శంషాబాద్, అక్టోబర్ 15(ప్రజా గొంతుక )శంషాబాద్‌లోని ఇన్ఫెంట్ జీజస్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన విద్యార్థినులు అక్షయ, దీక్షిత రంగారెడ్డి జిల్లా కో-కో జట్టుకు ఎంపికయ్యారు. ఈ సంతోషకర సందర్భంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్ మరియు అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ అభినందనలు వ్యక్తం చేశారు.ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యాబోధనతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నాం. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా క్రీడా రంగంలోనూ రాణించాలి. తల్లిదండ్రుల ప్రోత్సాహం విద్యార్థుల ప్రతిభాభివృద్ధికి కీలకం. క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయి. ప్రతి విద్యార్థి తన ప్రతిభను గుర్తించి ముందుకు సాగాలి, అని పేర్కొన్నారు.అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ అక్షయ, దీక్షిత ఎంపిక మా పాఠశాలకే కాకుండా మొత్తం జిల్లాకు గర్వకారణం. రాష్ట్ర స్థాయిలోనూ వీరు రాణిస్తారని మేము విశ్వసిస్తున్నాం. క్రీడలు క్రమశిక్షణ, జట్టుభావం, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. మా పాఠశాల విద్యార్థుల ప్రతిభకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుంది,అన్నారు.పాఠశాల శారీరక విద్యా ఉపాధ్యాయులు ఆనంద్, రవి మరియు నిర్వహణ కమిటీ సభ్యులు ఎంపికైన విద్యార్థినులను అభినందిస్తూ, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ విజయాలను సాధించాలని ఆకాంక్షలు తెలిపారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

## కోసం శంషాబాద్‌లో నిరసన కార్యక్రమం

జీవో నం.9 అమలు చేయాలంటూ బీసీ హక్కుల సాధన సమితి ధర్నా శంషాబాద్, అక్టోబర్ 15(ప్రజా గొంతుక) బీసీ హక్కుల సాధన సమితి, రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జీవో నంబర్ 9ను వెంటనే అమలు చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య నేతృత్వంలో శంషాబాద్ పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ, తెలంగాణలో బీసీలు మొత్తం 62% ఉన్నప్పటికీ, స్థానిక ఎన్నికల్లో బీసీలకూ తగిన రిజర్వేషన్లు ఇవ్వడం ఆలస్యం కావడం సమాజంలో అసమానత్వానికి దారితీస్తోందని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 18వ తేదీన పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రభు మాట్లాడుతూ %-% "బీసీల హక్కులను సరిగా ఇవ్వడం అవసరం. ప్రభుత్వం ఈ అంశాన్ని సమర్థవంతంగా పరిష్కరించాలి. జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు వలన బీసీలకు న్యాయం జరిగే మార్గం తెరుచుకోవాలి,అని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు,రాష్ట్ర సమితి సభ్యులు: కే. రామస్వామి, బుద్ధుల జంగయ్య,రైతు సంఘం రాష్ట్ర నాయకులు ప్రభు లింగం,సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు: రచ మల్ల, యాదగిరి, ఎం. ఏ. రియాజ్, నీలమ్మ సిపిఐ మండల కార్యదర్శులు: నర్రగిరి, ఆనంద్ గౌడ్, నీలమ్మ రమావత్, సక్రు నాయక్, కమలమ్మ, యాదమ్మ, మంజుల మండల కార్యదర్శులు: చేవెళ్ల సత్తిరెడ్డి,గండిపేట్,మల్లేష్,ఇబ్రహీంపట్నం సురేష్, శంకర్పల్లి సుధీర్,బీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు: అన్నెపు ప్రభు, డి జంగయ్య, కే రాములు, బి చంద్రయ్య, ఆనంద్ టి, శంకరయ్య, నరేంద్ర,ప్రాంతీయ నాయకులు, కార్యకర్తలు బీసీలకు తగిన రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్‌ను ప్రభుత్వానికి స్పష్టం చేశారు.




# ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకం

హాలియా మున్సిపాలిటీ ప్రజల భద్రత మన బాధ్యత హాలియా మున్సిపాలిటీలో సురక్ష యోజన దరఖాస్తులు లభించును ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: అక్టోబర్:15

ప్రతి పౌరుడికి కేవలం ?20 వార్షిక రుసుముతో ప్రమాద బీమా రక్షణ!అర్హత: 18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల బ్యాంక్ ఖాతాదారులుబీమా రక్షణ:ప్రమాద మరణం లేదా పూర్తిగా వికలాంగం %- ?2,00,000 భాగిక వికలాంగం %- ?1,00,000 రుసుము: సంవత్సరానికి ?20 మాత్రమే (బ్యాంక్ ఖాతా నుండి ఆటో డెబిట్)పునరుద్ధరణ: ప్రతి సంవత్సరం జూన్ 1 నుండి మే 31 వరకునమోదు:సమీప బ్యాంకు శాఖ / నెట్ బ్యాంకింగ్ / మొబైల్ యాప్ ద్వారాఈ పథకం డెలివరీ బాయ్స్, డ్రైవర్లు, మెకానిక్లు, రోజువారీ కూలీలు, బైక్ వినియోగదారులువంటి వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.హాలియా మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గా రెడ్డి ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నారు "మీ కుటుంబ భద్రత కోసం హాలియా మున్సిపాలిటీ ప్రజలు తేవాల్సిన పత్రాలు.1 ఆధార్ కార్డు జిరాక్స్ 2 బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ 3 పాస్ ఫోటో ఒకటి 4 నామిని ఆధార్ కార్డు జిరాక్స్ ఇట్టి జిరాక్స్ పత్రాలు తీసుకొని వచ్చి మున్సిపల్ కార్యాలయంకు తీసుకొని రాగలరు . మీరు వచ్చిన ఎడల మీయొక్క బ్యాంక్ కు సంబంధించిన దరఖాస్తు రాసి మీయొక్క బ్యాంకులో దరఖాస్తులు అందజేస్తాం కావునఈ పథకంలో తప్పనిసరిగా నమోదు చేసుకోండి."



## డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు అన్నివేళలా

# సహకరిస్తాను. బీజేపీ జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్

మేడ్చల్ /ప్రజా గొంతుక ప్రతినిధి అహ్మద్‌గూడ డబుల్ బెడ్ రూమ్ స్థానిక ప్రజల పరిస్థితి" రెక్క ఆడితే గాని డొక్కాడని పేద ప్రజల నుంచి అన్యాయంగా డబ్బులు వసూలు చేస్తున్న తీరుపై హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి కార్యాలయాన్ని ముట్టడిస్తూ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసిన ప్రజలు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు గాలి సంపత్ యాదవ్ వారికి మద్దతు తెలుపుతూ వారి సమస్యలపై అధికారులను దృష్టికి తీసుకెళ్లారు. అహ్మద్‌గూడలోని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు దమ్మాయిగూడలోని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు( హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి ) కార్యాలయాన్ని మూటడిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు, ప్రతి నెలా లైన్‌మెన్ కోసం 8,000 రూపాయల జీతం వసూలు చేస్తూ, కేవలం పైప్ వాల్ ఇప్పెందుకు మాత్రమే పేద ప్రజల నుంచి అన్యాయంగా డబ్బులను తీసుకుంటున్నందుకు వ్యతిరేకంగా ఈ రోజు ప్రతిబంధక ప్రదర్శన జరిగింది. ఇలాంటి వసూళ్లు గత సంవత్సరం నుంచి జరుగుతుందని లబ్ధిదారులు ఆరోపించారు. ఈ సందర్భంగా.కార్యాలయ గౌ'శ్రీ"సతీష్ ఏ ఈ జలమండలి అసిస్టెంట్ ఇంజనీరింగ్ ని కలిసిన బిజెపి మేడ్చల్ జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ.. లబ్ధిదారుల సమస్యలను వివరించారు, ఈ సందర్భంగా ఏ ఈ సతీష్ మాట్లాడుతూ "లైన్‌మెన్ జీతం కోసం ఇప్పటికే ప్రభుత్వం బాధ్యత వహిస్తోందని మీరు ఏమీ చెల్లించాల్సిన అవసరం లేదు"అని అన్నారు, అలాగే, ప్రభుత్వం ఇచ్చిన (రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్) నియమాల పత్రంలో మెయింటెనెన్స్ బాధ్యతలు ప్రజల మీదే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంపత్ యాదవ్ మాట్లాడుతూ ఇక్కడ ఉన్న వారంతా పేద ప్రజలు వారి మీద ఆర్ డబ్ల్యూ ఏ నియమాలు విధించడం ఎంతవరకు సరైనది?" అని అడిగిన సంపత్ యాదవ్ ప్రశ్నకు ఏ ఈ సతీష్ "ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు చేర్చి, త్వరలోనే స్పష్టమైన జవాబు ఇస్తాము" అని హామీ ఇవ్వడమైనది, అంతవరకు ఎవరూ లైన్‌మెన్‌కు జీతం చెల్లించవద్దని, పైప్ వాల్ బాధ్యతను లైన్‌మెన్ తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో అహ్మద్‌గూడ ప్రెస్ క్లబ్ సభ్యులు, అహ్మద్‌గూడ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.






# పోషకాహారంతో రక్తహీనత దూరం

-నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మలనల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:15గర్భిణులు, బాలింతలతో పాటుగా అయిదేళ్ల లోపు చిన్నారులకు పోషకాహారం అందించడం వల్ల వారితో రక్తహీనతను దూరం చేసి సంపూర్ణ ఆరోగ్యవంతులుగాతీర్చిదిద్దవచ్చని నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల అన్నారు. పోషణ మాహ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో పానగల్, చర్లపల్లి, గొల్లగూడ సెక్టాలలోని గర్భిణీలకు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న మానవ జీవన క్రమంలో ఆహారం పట్ల సమతుల్యత పాటించడంపై ఎవరికి తగిన అవగాహన లేకపోవడం వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులను లక్ష్యంగా చేసుకుని ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మంచి పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పోషణ మాహ్ కార్యక్రమం ద్వారా చక్కటి అవగాహన అందుతుందని, కాబోయే తల్లులు మంచి పోషకాహారం తీసుకుంటూ అనీమియా బారిన పడకుండా ఆహ్లాదకరమైన పరిస్థితులు కల్పించుకోవాలని చెప్పారు. గర్భిణీలు, పాలు ఇచ్చే తల్లులు, మహిళలు పూర్తి స్థాయిలో పోషకాలు అంటే ఆహరం తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టి రేపటి రాబోయే రోజుల్లో బావిభారత పౌరులు అవుతారని పేర్కొన్నారు. గర్భిణీలు నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగడంతోపాటు రక్తహీనత, శక్తి, మాంసకృతుల లోపం, అయోడిన్, విటమిన్, ఏ, బీ లోపాలకు గురి కారన్నారు. పౌష్టికాహారంలోపం వల్ల బరువు తక్కువగా ఉండటం, బలహీనంగా ఉండటం వంటి సమస్యలతోపాటు శ్వాస తీసుకోవడం, గుండె కదలికలు, బుద్ధి మాంద్యం, మృత జననాలు, పిల్లల మరణాలు, పురిటి మరణాలు సంబవిస్తాయని తెలిపారు. ఆరోగ్యానికి ఉపయోగపడే ఆకుకూరలు, కూరగాయాలు, పండ్లు, ధాన్యాలు, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు లక్ష్మమ్మ, పార్వతి, సరస్వతి, అంగన్వాడీ టీచర్లు శ్రీలక్ష్మి, అనిత, సరిత, భాగ్యలక్ష్మి, రజిత, సునంద, సావిత్రమ్మ, ప్రకృతాంబ, రాజేశ్వరి, పద్మ, భారతి ఆశ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


### మర్యాదపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి

## అనుముల రేవంత్ రెడ్డి కుటుంబాన్ని కలిసిన లపంగి నరసింహ.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామానికి చెందిన లపంగి నరసింహ,కొండారెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కుటుంబాన్ని కలిసి శాలువతో సన్మానం చేయడం జరిగింది. లపంగి నరసింహ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎలక్షన్లో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎలక్షన్ లో మునుగోడు నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరుగుతుందని వారు ఒక ప్రకటనలో తెలిపారు.



## జాతీయ ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 16:మెదక్ జిల్లా. శివంపేట మండలం,గుండ్లపల్లి గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటూ టీకాల కార్యక్రమంన్ని జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్.వెంకటయ్య గారిచే ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం తో పాటు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా పశుగానభివృద్ధి అధికారి ప్రభాకర్ పాల్గొని పశువులలో కృత్రిమ గర్భధారణ వలన జరిగే మేలును రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నర్సాపుట్ ఏడి జనార్దన్ రావు పాల్గొనడం జరిగింది. డాక్టర్ సంధ్య మండల పశువైద్యధికారి, డాక్టర్ ఫార్చీన్,డాక్టర్ ప్రియాంక పరస్టాఫ్ పవన్, రమాదేవి, కీర్తి,గోపాల మిత్ర గోపాల్, సూపెర్వైసోర్ సత్యనారాయణ, ఓస్ వెంకట్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ఈ నెల 15 నుండి నవంబర్ 14 వరకు జరుగుతుంది కావున ఈ అవకాశాన్ని పాడి రైతులు వినియోగించుకోగలరు ఈ రోజు 178 గేదలకి టీకాలు, 45 పశువులకి చుడి పరీక్ష,32 దూడలకి నట్టల మందు ఇవ్వడం జరిగింది.



## గిరిజన మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత.

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 15:మెదక్ జిల్లా. శివంపేట మండలం,బిక్య తాండకు చెందిన ధనావత్ ధన్ సింగ్ అనారోగ్యం కారణం వల్ల నిన్న మృతి చెందడం జరిగింది. అ బాధిత కుటుంబానికి పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్ ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. బిక్క తాండకు చెందిన యువ నాయకులు రాజేందర్ నాయక్ చేతుల మీదగా బాధితుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగాల లక్ష్మీ నరసయ్య, పూల అర్జున్,బిక్య తాండవాసులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## తిర్మలాపురం గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

జగిత్యాల జిల్లా అక్టోబర్ 15 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలం తిర్మలాపురం గ్రామంలో గాలికుంటు నివారణ టీకాల పంపిణీ ని మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్ ప్రారంభించారు. పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పక వేయించాలని తెలిపారు మండల పశు వైద్యులు డాక్టర్ డీ రవీందర్ బివిఎస్సి. ఎహెచ్ తిర్మలాపురం గ్రామంలో పశు వులకు ప్రభుత్వం పంపిణీ చేసిన గాలికుంటు నివారణ టీకాలు వేశారు పశువులకు సోకే సీజనల్ వ్యాధులపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, పశువులు అనారోగ్యానికి గురైతే వెంటనే సమాచారం ఇవ్వాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీ సి సెల్ అధ్యక్షుడు కాశ గంగాధర్ తాజా మాజీ సర్పంచ్ ఎరవేని రమేష్ ఓగులపురం లచ్చయ్య దాసండ్ల మధు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగ మియా కళ్లెం తిరుపతి మాస్కం అంజయ్య కళ్లెం రవి గాదే నరసయ్య మాస్కం అనిల్ పశు వైద్య సిబ్బంది రాజశ్రీ వి ఏ రవీందర్ వి ఏ పబ్బ నర్సయ్య ఓఎస్ నిశాంత్ ఓఎస్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్ -1 విజేతకు ఘన సన్మానం



కులకచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రూప్ -1 ఫలితాల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీఆర్ ( డిస్టిక్ రిజిస్టర్ ) గా ఉద్యోగం సాధించిన,వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల నివాసి తుప్పలి మౌనిక అశోక్ కుమార్ ను దళిత ఎమ్మార్పియస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంబు వెంకటయ్య జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల ప్రధాన కార్యదర్శి,నాగని వెంకట్ రాములు ఎమ్మార్పియస్ జిల్లా నాయకులు,గుండుమల్ల బందయ్య ఏపీఎం,తుప్పలి ఆనంద్ కుమార్ పిఎస్ హెచ్ ఎంఎ జిల్లా అధ్యక్షులు, బైండ్ల బాలకృష్ణరావు మండల దళిత సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి,సాలేటి రవికుమార్ పంచాయతీ కార్యదర్శి,పోతగళ్ల గోపాల్ గ్రామ దళిత సంఘం ఉపాధ్యక్షులు,దుల్లాకాడి మొగులయ్య ఎమ్మార్పియస్ మండల ఉపాధ్యక్షులు,సాలెటి వెంకట్ స్వేరో జిల్లా నాయకులు, రాము,ప్రసన్న తదితరులు ఉన్నారు.

## టీకాల కార్యక్రమం పరిశీలన

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇలుపు పుల్లారావు జిల్లా వాక్సిన్ మేనేజర్ సి. హెచ్. రమణ మధిర మండలం దెందుకూరు మడుపల్లి మధిరలో నిర్వహించిన టీకాల కార్యక్రమంను రికార్డులను పర్శిలించి సిబ్బందికి తగు సూచనలు చేయటమైనది. హాజరైన గర్భిణీలు బాలింతలకు టీకాలపై అవగాహన కల్పించటమైనది. బిడ్డకు ప్రథమ టీకా తల్లి ముర్రుపాలు అని, తదుపరి 12 రకాల ప్రాణాంతక వ్యాధులనుండి రక్షణకు 11 రకాల టీకాలు శిశువు జన్మించినప్పటి నుండి ఒక ఏడాది లోపు వేయటం జరుగుతుందని కావున పిల్లల తల్లిదండ్రులు సరిఅయిన సమయంలో సక్రమంగా టీకాలు వేంచుకోవాలని"చిన్నారులకు టీకాలే ఆరోగ్య రక్ష "అని సూచించనైనది. సిబ్బంది నూరు శాతం లక్ష్య సాధన దిశగా పని చేస్తూ ప్రతి టీకాను ఆన్లైన్లో ఎంట్రీ చేయాలనీ ఆదేశించనైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృథ్వి, డాక్టర్ రాంమోహన్ సి. హెచ్. ఓ వెంకటేశ్వర్లు హెచ్. ఇ. ఓ గోవింద్ సూపెర్వైసోర్ లంక కొండయ్య ఎ. ఎన్. ఎమ్స్ ఆశాలు పాల్గొన్నారు.



## గాలి కుంటు వ్యాధి నివారణ పశు వైద్య శిబిరాలు విజయవంతం

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలంలో సిద్దినేనిగూడెం దెందుకూరు గ్రామాలలో జాతీయ పశు వ్యాధుల నివారణలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధినివారణ శిబిరాలు మండల వైద్యాధికారి ఉమా కుమారి గారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో వైద్య బృందాలతో పశుపోషకులు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా చేయించాలని గాలికుంటు అంటువ్యాధి సోకిన పశువులు అధిక జ్వర తీవ్రతతో నోట్లో పొక్కులు పుండ్లుగా మారి నొప్పి వలన మేత మరియు నీరు తీసుకోకుండా నీరసించి పోతాయి ఎడ్లు వ్యవసాయ పనులకు సహకరించలేవు కావున ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరూ తమ పశువులకు టీకాలు వేయించాలని తెలిపారు వ్యాధి సోకకుండా పశువుల పాకలను ప్రతిరోజు శుభ్రపరిచి అపరిశుభ్రంగా లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ పశు వైద్య శిబిరాలలో పశుపోషకులు సూరంశెట్టి కిషోర్ కటికల సత్యనారాయణ రెడ్డి వేల్పుల గోపి కొంగల వెంకట కృష్ణారావు వట్టి కొండ నాగేశ్వరరావు ఈదర వేణు యడ్లపల్లి సీతారామయ్య,పగిడిపల్లి శ్రీను కందుకూరి మోహన్రావు బంకా నాగేశ్వరరావు మరియు పశు వైద్య సిబ్బంది గోపాల మిత్రులు పాల్గొన్నారు





## నర్సాపురం సందర్శించిన అధికారులు

వలిగొండ అక్టోబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వలిగొండ మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో వర్షపు నీరు ఇండ్ల లోకి రావడంతో ప్రజలు ఇబ్బంది పడడంతో మండల సబ్ ఇన్స్పెక్టర్ యుగంధర్ గౌడ్ తహసిల్దార్ దశరథ ఎంపీడీవో జలంధర్ రెడ్డి బుధవారం గ్రామాన్ని సందర్శించి జెసిబి తో కాల్వ తీయించి నీటిని బయటకు పంపించడం జరిగింది. శాశ్వత పరిష్కారం కోసం ఇటీవల మెయిన్ రోడ్డు వలిగొండ నుండి తొర్రూరు వరకు వేసిన రోడ్డు ఎత్తు ఉండడం వలన దానికి నేషనల్ హైవే అథారిటీ వారితో సంప్రదించి శాశ్వత పరిష్కారం చేయాలని వారితో అధికారులు ఫోన్లో మాట్లాడి శాశ్వత చర్య తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ యంత్రరికరణ కొరకు దరఖాస్తు సేకరణ



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలంలోని రైతులందరికీ తెలియజేయునది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మధిర మండలం కు గాను మాన్యువల్ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్ మరియు పవర్ విడర్ సబ్సిడీ మీద కేటాయించడం జరిగింది . దీనికి గాను ఈ నెల 24వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది మధిర మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు తీసుకోబడును. చిన్న సన్నకారు ఎస్సీ ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద ఇవ్వబడును. దీనికి కావాల్సిన పత్రాలు1) ఆధార్ కార్డు 2) పట్టాదారు పాస్ బుక్కు 3) రైతు యొక్క ఫోటోలు(2)కె. సాయిదీక్షిత్ అగ్రికల్చర్ ఆఫీసర్ మధిర మండలం

## పేదలకు ఆపద హస్తం సీఎం రిలీఫ్ ఫండ్ :మందముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ కి సంబంధించిన ఎండి .మిస్బా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ బసవతారకం ఆసుపత్రిలో చికిత్స చేయాలని తెలుసుకొని అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ వో సి ద్వారా ద్వారా గతంలో ?500000/-(ఐదు లక్షలు)రూపాయలు మరియు ఈరోజు ?300000/-(మూడు లక్షలు)రూపాయలు మంజూరు చేయించిఈరోజు ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు లిఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అందజేశారుఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఎల్ఓసి ద్వారా చెక్కును అందజేసిన మందమల్ల పరమేశ్వర్ రెడ్డి కి వారి కుటుంబ సభ్యులుప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,పి ఎస్ ఎన్ చౌదరి పాల్గొన్నారు.



## నర్సాపురం సందర్శించిన అధికారులు

వలిగొండ అక్టోబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వలిగొండ మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో వర్షపు నీరు ఇండ్ల లోకిరావడంతో ప్రజలు ఇబ్బంది పడడంతో మండల సబ్ ఇన్స్పెక్టర్ యుగంధర్ గౌడ్ తహసిల్దార్ దశరథ ఎంపీడీవో జలంధర్ రెడ్డి బుధవారం గ్రామాన్ని సందర్శించి జెసిబి తో కాల్వ తీయించి నీటిని బయటకు పంపించడం జరిగింది. శాశ్వత పరిష్కారం కోసం ఇటీవల మెయిన్ రోడ్డు వలిగొండ నుండి తొర్రూరు వరకు వేసిన రోడ్డు ఎత్తు ఉండడం వలన దానికి నేషనల్ హైవే అథారిటీ వారితో సంప్రదించి శాశ్వత పరిష్కారం చేయాలని వారితో అధికారులు ఫోన్లో మాట్లాడి శాశ్వత చర్య తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు





## వ్యవసాయ యంత్రరికరణ కొరకు దరఖాస్తు సేకరణ

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చింతకాని మండలంలోని రైతులందరికీ తెలియజేయునది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద చింతకాని మండలం కు గాను మాన్యువల్ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్ మరియు పవర్ విడర్ సబ్సిడీ మీద కేటాయించడం జరిగింది . దీనికి గాను ఈ నెల 24వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది. చింతకాని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు తీసుకోబడును. చిన్న సన్నకారు ఎస్సీ ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు 40% సబ్సిడీ మీద ఇవ్వబడును. దీనికి కావాల్సిన పత్రాలు1) ఆధార్ కార్డు 2) పట్టాదారు పాస్ బుక్కు 3) రైతు యొక్క ఫోటోలు(2) మానసఅగ్రికల్చర్ ఆఫీసర్ చింతకాని మండలం.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం16అక్టోబర్2025

# మేంకాదా317 జీవోబాధితులం ?

### మాకేందుకీ అన్యాయం 317 జీవో నేపథ్యం :



నీళ్లు, నిధులు, నియామకాల కోసం, స్థానికత పునాదులపై, ఎన్నో పోరాటాల ఫలితంగా ఏర్పడ్డది తెలంగాణ రాష్ట్రం. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పరిపాలన సరళీకరణ.ఆర్థిక,విద్య, సామాజిక అభివృద్ధి. గ్రామీణ పట్టణ ప్రాంతాల సమతుల్యత లక్ష్యంతో 11-10-2016 నాడు నూతన జిల్లాల ఏర్పాటు జరిగింది. అభివృద్ధి కాంక్షతో ఏర్పడ్డ నూతన జిల్లాల ఏర్పాటే కొంతమంది ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు శాపమైంది.నూతన జిల్లాల ప్రకారం ఉద్యోగ, ఉపాధ్యాయులను కొత్త జిల్లాలకు సర్దుబాటు చేసే ప్రక్రియలో భాగంగా 29-08-2018 లో కేంద్ర ప్రభుత్వం (ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ కేడర్ అండ్ రేగ్యులేషన్ ఆఫ్ డైరెక్ట్ రిక్రూట్మెంట్) రాష్ట్రపతి ఉత్తర్వులు ఇచ్చింది. దీని ప్రకారం నాటి రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఎంఎస్ 124 తో 30.08.2018 నాడు జీవో ఇచ్చి 2022 వరకు అమలుచేయకుండా ఆగమేఘాల మీద జీవో 317 ను 6.12.202 నాడు స్థానికత అనే అంశానికి పాతరేసి సీనియారిటిని పరిగణలోకి తీసుకొని నూతన జిల్లాల వారిగా ఉద్యోగ ఉపాధ్యాయులను విభజించింది. ఈ ప్రక్రియలో భాగంగా అభివృద్ధి చెందిన జిల్లా కేంద్ర ప్రాంతాలు సినియర్లకే దక్కడంతో జూనియర్లంతా కొత్తజిల్లాలోని సుదూర ప్రాంతాలకు విసిరివేయబడ్డారు. దీనితో చాలా మంది ఉద్యోగ ఉపాధ్యాయులు వారి స్థానిక జిల్లాను కోల్పోయి పక్కజిల్లాలో పరాయి వారుగా మిగిలి, ప్రతి రోజు వందల కిలోమీటర్ల ప్రయాణంతో నరకయాతన అనుభవిస్తున్నారు.

317 జీవో పరిణామాలు :

స్థానికతను కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయులు రోడ్లపైకొచ్చి వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తే నాటి నాకులు ప్రతినిధులు ఒక మంచిపని జరిగినప్పుడు కొద్దిమందికి అన్యాయం జరుగుతుందని మాట్లాడారు. ఈ కొద్ది మందికి కూడ అన్యాయం ఎందుకు జరగాలనేది ప్రశ్న?

ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణ ఏర్పాటు జరిగినప్పుడు జరిగిన ఐఏఎస్ ల విభజనలో ఆంధ్ర ప్రాంతానికి కేటాయించబడిన ఐఏఎస్ అధికారులు క్యాట్ ను, ఆశ్రయించడం.కోర్టులను ఆశ్రయించి తిరిగి తెలంగాణ ప్రాంతానికి వచ్చారు. సకల సౌకర్యాలు పొందే ఐఏఎస్ లే ఇతర ప్రాంతాలలో ఉండనప్పుడు కేవలం జిల్లాస్థాయి ఉద్యోగులు ఎలా ఉండగలరు. ఐఏఎస్ లకు ఒక న్యాయం చిన్నస్థాయి ఉద్యోగులకు ఒక న్యాయమా? స్థానికత కోసం జరుగుతున్న ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని నాటి ప్రభుత్వం నష్టపోయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు అనుకూలంగా మ్యూచువల్ బదిలీలకు జీవో నంబర్ 21ని 02.02.2022 విడుదల చేసింది. ఈ మ్యూచువల్ బదిలీల మూలంగా లక్షలరూపాయలు చేతులు మారి డబ్బులున్న వారికే అవకాశాలు దొరికాయన్నది బహిరంగ రహస్యమే. దీనితో సమస్య పూర్తిగ పరిష్కారానికి నోచుకోలేదు. నష్టపోయిన ఉద్యోగ,ఉపాధ్యాయులు చేసే పోరాటంలో అప్పుడు ప్రతిపక్షం లో ఉన్న నేటి గౌ? ముఖ్యమంత్రి గారు గాంధీ భవన్ సాక్షిగా మేము అధికారంలోకి వస్తే 48 గంటల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. నేటి మంత్రులు సైతం స్థానికతకోసం జరిగిన పోరాటంలో పాల్గొని అధికారంలోకి రాగానే 317 జీవో సమస్యను పరిష్కరిస్తామని అనేక సందర్భాల్లో మద్దతిచ్చారు. నూతన ప్రభుత్వం ఏర్పడితే మా సమస్య తీరుతుందని ఆశతో ఉద్యోగులు నేటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం చెప్పినట్టు కేబినేట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి ఏడాది కాలం సమయం తీసుకొని పలు దఫాలుగా చర్చలు జరిపి, 30.07.2025 నాడు ఇచ్చిన ఒక యూవో నోట్ ఇచ్చింది. దీని ప్రకారం కేవలం స్థానభ్రంశం చెందిన వారికి మాత్రమే స్థానిక జిల్లాలకు వెళ్లే వెసులుబాటును కల్పిస్తామని అర్థం. దీనితో నష్టపోయిన, ఉద్యోగ ఉపాధ్యాయులు మళ్లీ ఆందోళన బాటపట్టగా 29.11.2024 నాడు జీవో నంబర్ 245 తో మ్యూచువల్,స్పౌజ్,మెడికల్ వారికి మాత్రమే గత ప్రభుత్వం పరిష్కరించిన సమస్యలే ఈ ప్రభుత్వం చేసింది కాని శాశ్వత పరిష్కారం మాత్రం చూపలేదు. పోరాటమే అంతిమ పరిష్కారం ఇస్తుందని భావించిన 317 జీవో బాధిత రాష్ట్ర నాయకత్వం చేసిన పోరాటాల ఫలితంగా శాసన మండలిలో 317జీవో స్థానికతపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది.ఈ సందర్భంగా స్థానికత అనే అంశం రాష్ట్రపతి ఉత్తర్వులకు సంబంధించిన కేంద్ర పరిధిలోని అంశం దీనిలో మార్పులు తీసుకొస్తే గాని సమస్యను పూర్తిగా పరిష్కరించుకోలేం. దానికోసం కోసం కేంద్రానికి లేఖ రాస్తామని మండలిలో గౌ? మంత్రి శ్రీధర్ బాబు గారు చెప్పారు. ఇది కేంద్రం కోర్టులోకి పంపితే సమస్య పరిష్కారానికి అధిక సమయం తీసుకుంటుంది అని చర్చలో పాల్గొన్న మండలిలోని గౌరవ సభ్యులు అన్నప్పుడు, ఎక్కువ సమయం తీసుకోకుండా రెండు మూడు నెలల్లోనే కేంద్రనుండి సమాధానం వచ్చేవిధంగా మన కేంద్ర మంత్రుల ద్వారా ఒత్తిడి తీసుకొద్దామని చెప్పారు. ఈ మాట చెప్పి నేటికి ఏడాదికి ఎక్కువే సమయం గడిచింది. ఐనా కూడ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఒక్క లేఖ కూడా రాయకపోవడం శోచనీయం.

స్థానికతను నిర్ధారించే కొలమానమేది:

ప్రభుత్వం 317 జీవో బాధితులకు శాశ్వత పరిష్కారం చూపించకపోగా వారిని విభజించింది.16.09.2025 నాడు జీవో నంబర్ 190 తో కేవలం జిల్లా మారిన వారికి మాత్రమే వెసులుబాటు కల్పిస్తూ తాత్కాలిక అంతర్జిల్లా డిప్యుటేషన్ (బదిలీలు) జరపాలని చెప్పింది. 317 జీవో మూలంగా జిల్లా మారిన వారు మాత్రమే అర్హులు అని వారికి మాత్రమే అనుకూలంగా జీవో ఇచ్చింది. దీనిలో 317జీవో రాకముందే స్థానికేతర ప్రాంతంలో పనిచేస్తున్నవారు, 317జీవో వచ్చినప్పుడు ప్రమోషన్ లేకుండా అమలు తర్వాత ప్రమోషన్ వచ్చిన వారు కూడా అనర్హులే అని పేరుకొన్నది.దీని ద్వారా న్యాయం కేవలం పదిశాతం మందికే జరుగుతుంది.

స్థానికతను నిర్ధారించేది 317జీవో అమలైన కాలమా? లేక పనిచేసిన ప్రాంతమా? లేకా పుట్టి,పెరిగి,చదివిన ప్రాంతమా? 317 జీవో అమలప్పుడు ఎక్కడ పనిచేస్తున్నావో ఆ ప్రాంతాన్ని బట్టి స్థానికతను నిర్ధారించడం ఇదెక్కడి న్యాయం. ఐతే వివిధ కారణాల మూలంగా ఉమ్మడి జిల్లా ప్రాంతంలో(స్థానికేతర జిల్లాలో) 317 జీవో రావడానికి ముందునుండి దాదాపు7 నుండి 8 సంవత్సరాల నుండి స్థానిక జిల్లా ప్రాంతాన్ని వదిలి పనిచేస్తూ అప్పుడు జరిగిన బదిలీలలో స్వంత జిల్లా ప్రాంతానికి( స్థానిక జిల్లా) రావాడానికి అవకాశం దొరకక అక్కడే ఉన్నవారు స్థానికతకు ఎందుకు అర్హులు కాదో అంతుచిక్కని ప్రశ్నే..

317జీవో అమలు జరిపిన గత మూడు సంవత్సరాల్లో స్థానభ్రంశం చెందిన వారు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థలం మారినాము కాబట్టి మాకే న్యాయం జరగాలని అంటున్నారు. కాని వారి కంటే 4-5 సంవత్సరాల ముందునుండి స్థానికేతర ప్రాంతంలో పని చేస్తూ ఇబ్బందులు పడుతున్న వారి సంగతేమిటీ ?

2017 లో జరిగిన టీఆర్టీ ద్వారా ఉమ్మడి జిల్లా ప్రకారం కొత్త జిల్లా ప్రాంతం( స్థానికేతర ప్రాంతం)లో నియమింపబడినవారు ఎందుకు అర్హులు కారు. ఉదా: 2017 టీఆర్టీ వారు 15.07.2019 నాడు ఉమ్మడి జిల్లా ప్రకారం నియామకాల సమయంలో ఉమ్మడి జిల్లా కాబట్టి ఇప్పుడున్న నూతనజిల్లా (స్థానికేతరప్రాంతం)లో మాత్రమే ఖాళీలను చూపించి స్వంత జిల్లా ప్రాంతంలో ఖాళీలు లేని సందర్భంలో నూతనజిల్లా(స్థానికేతర) ప్రాంతంలో అపాయింట్మెంట్ తీసుకొని అక్కడ పనిచేయడం వల్ల మీరు స్థానికులు కారు అనడం ఎంతవరకు న్యాయం. ఇదే టీఆర్టీ ద్వారా( స్థానిక జిల్లా లో) నియమింపడి 317 జీవో అమలు సందర్భంలో పక్క ప్రాంతానికి ( స్థానికేతర ప్రాంతం) బదిలీపై వచ్చిన ఒకే కారణంతో 317జీవో బాధితుడు ఎట్లైతడు ? ముందునుండి స్వంత జిల్లాలో పనిచేసే అవకాశం రాక 317జీవో అమలు సందర్భంలో కూడా ఇతర ప్రాంతంలో ఉన్నందుకు 317జీవో బాధితుడు ఎందుకు కాడు? 317 జీవో అమలప్పుడు జిల్లా మారితెనే బాధితుడా లేకుంటే కాదా? ఎన్నో ఏండ్ల తరబడి అప్పడి ఉమ్మడి జిల్లా ఇప్పుడున్న స్థానికేతర జిల్లాలో పనిచేయడమే నేరమా? 317 జీవో అమలు అప్పుడు జిల్లా మారారు అనే అంశాన్ని పరిగణలోకి తీసుకుని గత సంవత్సరంలో ( 2024) జరిగిన ట్రాన్సఫర్ లలో పాతజిల్లా స్టేషన్ పాయింట్లను వాడుకోడానికి అవకాశం ఇచ్చారు.దానిమూలంగా వారు మంచి స్థానాలను పొంది లబ్ధిపొందారు. మళ్లీ వారికే తాత్కాలిక డిప్యుటేషన్ లో అవకాశం కల్పించి స్వంతం జిల్లాకు పంపుతున్నారు. మరి సుదీర్ఘ కాలం పాటు సుదూర ప్రాంతాలలో పనిచేస్తున్నవారు అర్హులు కాదా? లబ్ధి పొందిన వారికే మళ్లీ మళ్లీ అవకాశాలా ఇదెక్కడి న్యాయం.

అందరికి న్యాయం చేయాలి :

ఒక వికారాబ్ జిల్లాలోనే రిటైన్( నాన్ డిస్ లోకేటెడ్) వారు దాదాపు 500 మంది వరకు ఉంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 75 నుండి 80 శాతం మంది రిటైన్డ్(నాన్ డిస్లొకేటెడ్ ) వారు ఉంటారు నేటి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నికల మేనిఫెస్టోలో హామి ఇచ్చిన విధంగా 317జీవో స్థానికత సమస్యను పరిష్కరించి, స్థానికత కోల్పోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలి . చదివిన ప్రాంతాన్ని( బోనాఫైడ్) ఆధారంగా చేసుకొని స్థానికతను నిర్ధారించి బాధితుల్ని స్వంత జిల్లాకు కేటాయించాలి.

అనిల్ అనంగారి
టిఎస్ యూటిఎఫ్ మండల వైస్ ప్రెసిడెంట్.
చౌడాపూర్ మండలం.
వికారాబాద్ జిల్లా.

## గృహప్రవేశానికి హాజరైన అంజన్న ముదిరాజ్.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 15: మెదక్ జిల్లా. శివంపేట మండలం, గోమారం గ్రామ వాస్తవ్యులు మాదారి శంకర్ నూతన గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన లచ్చిరెడ్డిగూడెం గ్రామ వాస్తవ్యులు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు ఉప్పరి అంజన్న ముదిరాజ్ హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంజన్న ముదిరాజ్ మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను అందించిన.. ఎస్ఐ దికొండ రమేష్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న సెల్ఫోన్ పోగొట్టుకున్న ఘటనలో పోలీసులు చొరవతో ఫోన్ను తిరిగి స్వాధీనం చేసుకొని బాధితుడికి అందజేశారు. వివరాల్లోకి వెళ్తే..స్థానిక నివాసి 45,000 రూపాయల విలువ గల ఆపిల్ మొబైల్ ఫోన్ ఇటీవల పోగొట్టుకున్నాడు. దీనిపై బాధితుడు పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై రమేష్ కి ఫిర్యాదు చేయగా, వెంటనే కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. సీఐఐఆర్ పోర్టల్ సాంకేతిక సాయంతో ఫోన్ ఉన్న ప్రదేశాన్ని గుర్తించిన పోలీసులు దానిని స్వాధీనం చేసుకుని మంగళవారం బాధితుడికి తిరిగి అప్పగించారు. తమ విలువైన ఫోన్ను వేగంగా తిరిగి అందజేసిన ఎస్సై రమేష్ మరియు పోలీస్ సిబ్బందికి బాధితుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు స్థానిక పోలీసులు చూపుతున్న నిజాయితీ ప్రజల్లో విశ్వాసాన్ని మరింతగా పెంచుతోందని గ్రామస్థులు అభినందించారు.

### జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న
## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

ప్రజాగొంతుక//నర్సాపూర్//అక్టోబర్15//జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి. ఉపఎన్నికల్లో బాగంగా జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో జరిగే ఎన్నికల ప్రచారంలో బుధవారం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి బి ఆర్ ఎస్ నాయకులతో కలసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎర్ర గడ్డ డివిజన్ లో ఇంటింటికి వెళ్లి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని మాగంటి సునీతను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ గత పది సంవత్సరాల బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆమె ఓటర్లను కోరారు.రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే కాబట్టి మాగంటి సునీతను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోప్షన్ మెంబర్ మన్సూర్, హత్నూర మండల మాజీ ఎంపీ పి వావిలాల నర్సింలు, మండల యువజన విభాగం నాయకుడు తుమ్మలపల్లి కిశోర్, శేఖర్ గౌడ్,రమేష్ నాయక్ ఆగమయ్య తదితరులు పాల్గొన్నారు



## పెగడపల్లి మండల నూతనఎంపీడీవో గా శశి కుమార్ రెడ్డి బాధ్యతలు





జగిత్యాల జిల్లా అక్టోబర్ 15 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల నూతన ఎంపీడీవో గా శశి కుమార్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాకను పరిపాలన అధికారులు పంచాయతీ కార్యదర్శులు స్వాగతిస్తూ ఆయనను శాలువా వేసి పూల బోకే తో ఘనంగా సన్మానించారు. మల్లాపూర్ విధులు నిర్వహిస్తున్న శశి కుమార్ రెడ్డి ఇక్కడ పని చేసిన మహేందర్ ఎస్సీ కార్పొరేషన్ ఈవో బదిలీలలో భాగంగా పెగడపల్లి వచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మీకందరికీ కూడా నేను సుపరిచితుడేనని అన్నారు. విధులలో పారదర్శకంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకై బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేయిస్తూ చర్యలు చేపట్టాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మనమందరం విధులలో అలసత్వం వహించకుండా సమయానికి కార్యాలయాలకు వెళ్లేలా చూసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సీపీఆర్ మీద అవగాహన ఉండాలి డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.శ్రీనివాస్





జగిత్యాల జిల్లా అక్టోబర్ 15 ప్రజా గొంతుక న్యూస్ ఇప్పుడు చిన్న వయసు వ్యక్తులకు కూడా గుండె పోటు వస్తుందని,ప్రతి ఒక్కరూ సీపీఆర్ పద్ధతి మీద అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.శ్రీనివాస్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం వెల్గొండ గ్రామంలో సీపీఆర్ వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గుండె నుంచి రక్త ప్రసరణ ఆగిపోయినా ఐదు నిమిషాల్లోనే శరీరంలోని అత్యంత కీలకమైన అవయవం మెదడు పని చేయడం మానేస్తుందని, ఇలా కాకూడదంటే గుండె పోటు వచ్చిన వెంటనే సీపీఆర్ చేస్తే బాధిత వ్యక్తి బతకడానికి అధిక అవకాశాలు ఉంటాయని ఆయన వెల్లడించారు.సీనియర్ పాత్రికేయులు,రెడ్ క్రాస్ ప్రతినిధి,జిల్లా ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.వెల్గొండలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గ్రామ యువతను అభినందించారు.ఇటువంటి కార్యక్రమాలను రెడ్ క్రాస్, రోటరీ-ఆపీ సంస్థలు ఎప్పుడూ ముందుంటాయని వివరించారు.ఎంఒ డా.లవ కుమార్ సీపీఆర్ ఎలా చేయాలో ప్రయోగాత్మకంగా చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సతీష్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎంఒ డా.శివ కుమారి ఎమ్ఎల్‌హెచ్‌పీ సౌమ్య, సీహెచ్ఓ శ్రీనివాస్, సూపర్‌వైజర్ సులోచన, ఎంపీహెచ్ఏ మహేంధర్, విద్యార్థులు,యువత,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్ ఏ పీ జే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ యూనిట్








ప్రజా గుంతక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ స్థానిక బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏ పీ జె అబ్దుల్ కలాం గారి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఎన్ ఎస్ ఎస్ చైర్మన్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముందుగా అబ్దుల్ కలాం గారి చిత్రపటానికి పూలమాలలతో సత్కరించడం జరిగింది. కలాం గారిని ఉద్దేశించి శ్రీమతి నళిని శ్రీ మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అక్టోబర్ 15 ,1931 వ తేదీన రామేశ్వరంలో జన్మించారు. ప్రముఖ భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్త మరియు రాజనీతిజ్ఞుడు 2002 నుండి 2007 వరకు భారతదేశ 11వ రాష్ట్రపతిగా పనిచేశారు. భారతదేశ అంతరిక్ష మరియు క్షిపణి కార్యక్రమాలకు ఆయన చేసిన ఘన నియమైన కృషికి ఆయన విస్తృతంగా ప్రసిద్ధి చెందారు. ఆయనకు "భారతదేశ క్షిపణి మనిషి " మరియు " ప్రజల రాష్ట్రపతి" అనే బిరుదులు లభించాయి. ప్రతి రంగంలోనూ సాంకేతికతను అభివృద్ధి చెందిన దేశంగా ప్రాజెక్టుల ద్వారా 2020 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యాన్ని ఆయన వహించారు. 2007లో తన పదవీకాలం పూర్తయిన తర్వాత కాలం తన విద్య మరియు ప్రజా పనులను తిరిగి ప్రారంభించారు మరియు ఉపన్యాసాలు రచనల ద్వారా యువతలో నిబగ్నమై ఉన్నాడు అతను అనేక పుస్తకాల రచించారు వాటిలో కొన్ని "ఆత్మకథ" "వింగ్ ఆఫ్ ఫైర్" ఇది చాలామంది భారతీయులను ఉత్తేజపరిచింది. జులై 27, 2015లో ఐఏఎం కళాశాలలో షిల్లాంగ్లో ఉపన్యాసం ఇస్తూ మరణించారు. అమ్మగారు తరతరాలకు స్ఫూర్తిదాయక చిహ్నంగా నిలిచారు జాతీయ అభివృద్ధికి స్మరణ స్ఫూర్తిని మరియు అంకిత భావాన్ని కలిగి ఉన్న ఉన్నందుకు వారి వారసత్వం సైన్స్ విద్య మరియు జాతీయ పురోధికి ఆయన అంకితభావంతో తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది భారతదేశ క్షిపణి మరియు అణు కార్యక్రమాలతో ఆయన కీలకపాత్ర నుండి అధ్యక్ష పదవి వరకు మరియు మరణించేంతవరకు ఆయన జీవితం మనందరికీ ఆదర్శమని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతి రావు మాట్లాడుతూ కలాం గారికి 1981లో పద్మ భూషణ్ ణ్ 1990లో పద్మ విభూషణ్, 1997 లో భారతరత్న అత్యున్నత పౌర పురస్కారలను అందుకున్నారు. ఐక్యరాజ్యసమితి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవం గా నిర్వహించుకోవాలని ప్రకటించింది.తమిళనాడులో అనేక పురస్కారాలను అందిస్తున్నారు.వారి యొక్క జీవితం యువతరానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాట్లాడటం జరిగింది. ఎ. మోహన్ జి. జోనాతాన్ బాబు ఎ. రాజేంద్ర కుమార్ పి.లక్ష్మీకాంతం డి. పద్మావతి రామకృష్ణ,యం. రమేష్ యస్. రాజేంద్ర, జి. ప్రీయ కుమార్ రెడ్డి ఏ యూఎం కృష్ణ, యు డి సీ మదర్, అరుణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్లపై వరి ధాన్యం ఆరబెడితే కఠిన చర్యలు తప్పవు.ఎస్ఐదికొండరమేష్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల పరిధిలోని రైతులు రోడ్లపై వరి ధాన్యం ఆరబెట్టే పద్ధతిని పూర్తిగా మానుకోవాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని పోత్కపల్లి ఎస్ఐ దికొండ రమేష్ హెచ్చరించారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,, రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వలన వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో ధాన్యం రాశులు స్పష్టంగా కనిపించక వాహనాలు వాటిని ఢీకొని ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.రైతులు పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టడం ద్వారా తమకే కాకుండా ఇతరుల ప్రాణాలకు ముప్పు కలుగుతుందని గుర్తుచేశారు. ఎవరు రోడ్డుపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే, సంబంధిత ధాన్యం యజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యార్థం, ప్రయాణికుల రాకపోకల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోడ్లపై ఈ విధంగా ధాన్యం ఆరబెట్టడం సమాజానికి ఇబ్బంది కలిగించే చర్యగా పేర్కొన్నారు.రైతులు తమ పొలాల ప్రాంగణం, ఓపెన్ ప్రదేశాలు లేదా గ్రామ సమీపంలోని ఖాళీ స్థలాల్లో ధాన్యం ఆరబెట్టడం మంచిదని సూచించారు. ముఖ్యంగా డబుల్ రోడ్లపై ఒకవైపు వరి పోసి ఆరబెట్టడం వలన భారీ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఇప్పటికే జిల్లాలో ఇటువంటి ఘటనలు నమోదు కావడంతో ఉన్నతాధికారులు సైతం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారని ఎస్సై తెలిపారు.రైతులు సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి, రోడ్లపై ధాన్యం ఆరబెట్టకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ చర్యతో ప్రమాదాలు తగ్గుతాయని, ప్రజల భద్రత కాపాడబడుతుందని ఎస్సై దికొండ రమేష్ పేర్కొన్నారు.

# రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూ నేతృత్వంలోసెప్టెంబర్‌నేరసమీక్ష





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో బుధవారం పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో సెప్టెంబర్ నెల నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సమావేశాన్ని నేరుగా నడిపి, కేసుల పరిష్కార శాతం పెంచి పాత, పెండింగ్ (యుఐ %ఉ% పిటి) కేసులను వేగవంతంగా తీర్చివేయాలని ఆదేశించారు.వారి హైప్రయోజన సూచనల ప్రకారం, మహిళలపై, ఎస్సీ/ఎస్టీ, పోక్సో, మిస్సింగ్, ప్రాపర్టీ, సైబర్, రోడ్డు ప్రమాదాలు, గంజాయి-డ్రగ్స్ సంబంధిత కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రతి కేసులో ఆధునిక టెక్నాలజీ, శాస్త్రీయ పద్ధతులు ఉపయోగించి సమర్థవంతమైన దర్యాప్తు చేయాలి. మహిళల, బాలికల భద్రతకు ప్రత్యేక చర్యలు, బాధితులకు సమయస్ఫూర్తి కాపు, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలు, వాలంటీర్స్ ఏర్పాటు, ప్రాపర్టీ నేరాల నియంత్రణకు ప్రత్యేక టీమ్స్, గంజాయి-డ్రగ్స్ నిఘా, సైబర్ క్రైమ్ అవగాహన ప్రచారం తప్పనిసరి అని హెచ్చరించారు. ప్రతి రోజు ప్రధాన చౌరస్తాలు, గ్రామాల్లో పోలీస్ హాజరు కనిపించేలా ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని గైడ్ చేశారు.కమిషనరేట్ ప్రతిష్ఠ అధికారుల పనితీరుపై ఆధారపడినందున, విఫలమైతే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ. భాస్కర్ ఐపిఎస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, సీసీ పిఎస్ ఏసీపీ రంగా రెడ్డి, సిసియస్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, కమీషనరేట్ పరిధి ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు, సీఐలు, వివిధ వింగ్స్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

ప్రజాగొంతుక (పాపన్నపేటఅక్టోబర్15) పాపన్నపేట జూనియర్ కళాశాలకు చెందిన లోకేష్ ఎస్జీఎఫ్ క్రీడలలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు, స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్ తెలిపారు.పటాన్చెరులో జరిగిన ఉమ్మడిజిల్లా స్థాయి వాలీబాల్ పోటీలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. మారుమూల గ్రామమైన కొడుపాకకు చెందిన లోకేష్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల కళాశాల సిబ్బంది తదితరులు విద్యార్థిని అభినందించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం నలుగురు మృతి



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల పరిధిలోగల జంగంపల్లిలో హైవేపై రాంగ్ రూట్ లో వచ్చిన టిప్పర్ స్కూటీని ఢీకొనగా స్కూటీపై ప్రయాణిస్తున్న నలుగురు లో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. మరొకరు స్కిట్ అఫ్ పొందుతూ మృతి చెందారు. మృతులో ముగ్గురు ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందినవారు కాగా మరొకరు ఆదిలాబాద్కు చెందిన కిసాన్ గా గుర్తించారు. ముష్టికుంట్ల గ్రామానికి చెందిన జాస్లీన్ తన చిన్న కుమారుడు జడ్సన్ కు టీకా వేయించేందుకు తన తండ్రి కిసాన్ తో కలిసి వెళుతుండగా ఈ ఘటన చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడటంతో ముష్టికుంట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.




# మధిరలో 1962 108 102 వాహనాలను తనిఖీ చేసిన ఆవులూరి. దుర్గా ప్రసాద్

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం జిల్లా ఎమర్జెన్సీ సేవల అధికారి(ఇ యం ఇ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ ) ఆవులూరి.దుర్గాప్రసాద్ 108 ఎమర్జెన్సీ వాహనాలనీ మరియు1962 ( పశు సంచార వాహనం) 102 ( తల్లి బిడ్డ అమ్మ ఒడి ) వాహనాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వాహనాల పనితీరు రోజువారి కేసుల సంఖ్య మరియు రికార్డుల పరిశీలన వాడుతున్న మందుల నిర్వహణ తనిఖీ చేశారు. 108 ఉద్యోగులు ఎమర్జెన్సీ సమయంలో గోల్డెన్ అవర్ కచ్చితంగా పాటించాలి అని సూచించారు. మధిర నియోజకవర్గంలో 1962 పశు సంచార వాహనం అందరికీ అందుబాటులో ఉండాలని సూచించారు. 102 వాహనం గర్భిణీ స్త్రీలకు అందుబాటులో ఉండాలని సూచించారు. డ్యూటీలో 108 సిబ్బంది: పైలెట్ పేరెల్లి రవీంద్ర బాబు ఇ యం టీ ( ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) గుజ్జర్ల పూడి రామయ్య.1962 సిబ్బంది : వెటర్నరీ డాక్టర్ సౌజన్య, నందిని. కెప్టెన్ తాజుద్దీన్ వెంకటేశ్వర్లు 102 సిబ్బంది : తోటపల్లి రాజేష్ మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/15కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు, ముఖ్య కార్యకర్తలకు మరియు బూత్ ,గ్రామ కమిటీ అధ్యక్షులకు, మహిళలకు, తెలియజేయునది ఏమనగా అనగా రేపు గురువారం నాడు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బూర్గంపాడు మండలం సారపాక తాల్లగుమ్మూరు ఫంక్షన్ హాల్ నందు ఉదయం 09:00 గంటలకు సంఘటన్ శ్రీజన్ అభియాన్ – డిసిసి నియామక ప్రక్రియలో భాగంగా నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం కలదు కావున ఈ యొక్క కార్యక్రమానికి అందరూ సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరుతున్నాను. ఇట్లు మీసయ్యద్ ఇక్బాల్ హుస్సేన్కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు..

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం16అక్టోబర్2025

# బీసీల రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను రద్దు చేయాలి





భువనగిరి అక్టోబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి బీసీల 42% రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేన్ రద్దు చేయాలని బీసీ రిజర్వేషన్లపై బీజేపీ కేంద్ర ప్రభుత్వ మొండివైఖరి విడనాడాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలపై అంబేద్కర్ విగ్రహానికి ఆవేదనతో కూడిన వినతిపత్రం అందజేసిన యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు అలాగే వలిగొండ మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో బీసీల 42 శాతం రిజర్వేషన్ పట్ల హైకోర్టు స్టేను రద్దు చేయాలని వలిగొండ మండల సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో రామన్నపేట వలిగొండమండల కార్యదర్శులు ఊట్కూరు నరసింహ సలిగంజి వీరస్వామిఎర్ర రమేష్ గౌడ్ మహేష్ అంజయ్య సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# గండీడ్ మండల విద్య అధికారి కి వినతి పత్రం అందజేత




గండీడ్ అక్టోబర్ 15 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం రిటైర్మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేయగలరు. విషయనిసారం తమరితో చేయు మనవి శ్రీ కుదుముల కొండయ్య గారు, విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల, రెడ్డిపల్లిలో పనిచేస్తూ గత సంవత్సరం సెప్టెంబర్ 2, 2024 న పదవీ విరమణ చేశారు. ఆయన విద్యా సేవలకు 25 సంవత్సరాలకు పైగా సమయం అంకితమిచ్చి, ఎన్నో తరాల విద్యార్థులను తీర్చిదిద్దారు.ప్రస్తుతం ఆయన తీవ్రమైన ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. గత 14 రోజులుగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని నవోదయ ఆసుపత్రిలో %×జఖ% లో చికిత్స పొందారు. రోజుకు సుమారు ?20,000 చొప్పున ఖర్చు కాగా, ఇప్పటివరకు మూడు లక్షలకు పైగా వైద్య ఖర్చులు అయ్యాయి. అప్పులు చేసి ఈ ఖర్చులు భరించారు ఇప్పుడు ఇక భరించే స్థితిలో లేరు.దురదృష్టవశాత్తూ, ఆయన రిటైర్మెంట్ అయిన 14 నెలలు గడిచినా ఇప్పటివరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ (గ్రాట్యుటీ, పెన్షన్, లీవ్ ఎన్‌కాష్‌మెంట్ మొదలైనవి) అందలేదు. దీంతో ఆయనకు సరైన వైద్యం చేయించేందుకు ఏమాత్రం ఆర్థిక వనరులు లేక కుటుంబ సభ్యులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు . ప్రస్తుతం ఆయన ఇంట్లో ఆక్సిజన్ మీదనే ఉన్నారు.కాబట్టి, తక్షణం ఆయనకు రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను విడుదల కావాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని మొరనెత్తుకుంటున్నాము%ొ

చీశీవ: ఖాఖీ ఎశీవఎ చీశీ. 252350447, ద. 18.12.2024, ఖీఅఖుశ్రీ జూాం . ఎశీవఎ చీశీ. 2522895518, ఈ. 09.10.2024



# -శ్రీశ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

,- శ్రీ శ్రీ శ్రీ పా గుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) పోస్టర్ ను ఆహ్వాన పత్రిక ను -ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజా గొంతుక) గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు త్వరలో జరగబోయే కె.టి దొడ్డి మండల పరిధిలోని పాగుంట, వెంకటాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) పోస్టర్లు ను ఆహ్వానం పత్రికను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ముందుగా ఈవో గారు ఎమ్మెల్యే గారికి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.21-10-2025 మంగళవారం కళ్యాణ మహోత్సవం.. 22-10-2025 బుధవారం రథోత్సవం మహోత్సవం..23-10-2025 గురువారం స్వామివారి పల్లకి సేవ.. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలి వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలి. బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ ఎంపీపీలు విజయ్ రాజారెడ్డి, మాజీ జడ్పిటిసి రాజశేఖర్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప, మాజీ ఆలయం కమిటీ డైరెక్టర్ అభిలాష్, నాయకులు ఉరుకుంది చంద్రశేఖర్ యుగంధర్ గౌడ్, వెంకన్న గౌడ్, వెంకటన్న, కురమన్న, భగవంతు, గోపి , అమరేష్, వీరేష్, ఈవో పురేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ప్రాథమికోన్నత పాఠశాలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం94జయంతి వేడుకలు!

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా,గట్టు మండలం అంతంపల్లి గ్రామంలో బుధవారం ప్రాథ మికోన్నత పాఠశాలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లా డుతూ..ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశం యొక్క అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న సహ అనేక ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు పేద కుటుంబం కావటంతో కుటుంబ అవసరాలకు చిన్న వయసులోనే పని ప్రారంభించారు.పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత తన తండ్రికి ఆర్థికంగా ఏపీజే అబ్దుల్ కలాం తోడ్పడటానికి న్యూస్ పేపర్ పంపిణీ చేసేవారు. పాఠశాలలో సగటు మార్కులు వచ్చినప్పటికీ నేర్చుకోవడానికి తపనపడేవారు మరియు ఎక్కువ సమయం కష్టపడేవారు. నన్ను మా అమ్మ ఉదయాన్నే నాలుగు గంటలకు నిద్ర లేపేది అప్పుడు స్నానం చేసి లెక్కల టూషన్ కి వెళ్లేవాన్ని స్నానం చేసి రాకపోతే మాస్టర్ పాఠాలు చెప్పేవారు కాదు నేను ట్యూషన్ పూర్తి చేసుకొని రైల్వే స్టేషన్ కి వెళ్లే వాన్ని మద్రాస్ నుంచి వచ్చే దినపత్రికల పార్సిల్ ని తీసుకొని వాటిని పంపించేసేవాన్ని ఈ విధంగా పనిచేసే చదువుకున్న ఈయన భారతదేశానికి గొప్ప సేవలు అందించారు.



# పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ వెంటనే చెల్లించాలి

- ఏబీవీపీ ఆధ్వర్యంలో ర్యాలీ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండలం కేంద్రం శాంతినగర్ పట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ ) ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఏబీవీపీ నాయకుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్ర మంలో పాల్గొన్న వడ్డేపల్లి మండల బిజెపి అధ్యక్షులు బోయ నాగరాజు వారు మా ట్లా డుతూ గత నాలుగు సంవత్స రాలు గా పెండింగ్లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్మెంటు తక్షణమే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున శాంతినగర్ లో ఎన్టీఆర్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి లోకం మొత్తం పాల్గొనడం జరిగింది ప్లకార్డులుఉన్న ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదా లు చేస్తూ వెంటనే నిధులను మం జూరు చేయాలని ర్యాలీ ద్వారా నిరాశన తెలియజేయడం జరిగింది.



# స్నేహం కోసం ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక. తరిగొప్పుల మండలం అక్టోబర్ 15 బత్తలపర్రే గ్రామానికి చెందిన 2008/2009 10వ తరగతి బ్యాచ్ విద్యార్థిని పూర్ణిమ తండ్రి జెరుపుల రంగ (54) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషాద సమయంలో స్నేహం కోసం ఫౌండేషన్ సభ్యులు ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఫౌండేషన్ తరపున రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. . పూర్ణిమ కుటుంబానికి అండగా నిలిచిన ఫౌండేషన్ సభ్యులు తమ స్నేహబంధాన్ని మరింత బలపరిచారు.ఫౌండేషన్ సభ్యుల మానవతా దృక్పథాన్ని పూర్ణిమ మరియు ఆమె కుటుంబ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో స్నేహం కోసం ఫౌండేషన్ సభ్యులు అంకం రాజు, మంచినీళ్ల హరిప్రసాద్, జాడో శ్రీను, ఎదునూరి వేణు, సంపత్, శరత్ బాబు సంపత్ పాల్గొన్నారు



# రైతన్నపై కవిత

-అంశం : భూమిని నమ్ముకున్న రైతన్న
-కవిత శీర్షిక(5):- రైతన్న మనోవేదన

రైతు భూమిని నమ్ముకున్న మానవీయ ధీరుడు...
భూమిని దైవంగా భావించి.. దేశానికే సంపద సృష్టిచే రైతు
బాంధవుడుగా ప్రతి రైతు సమాజానికి దిక్సూచి...
నేడు వ్యవసాయం
ప్రభుత్వ, రాజకీయ పార్టీల
ముసుగుల్లో కీలు బొమ్మలాట లాడుతూ స్వార్థం అనే ముసుగు తొడుక్కొని
వ్యవసాయ కార్పోరేట్ల మాయాజాలం లోపడి నాటి వ్యవసాయం వైభవం
కాల గర్భంలో కలిసిపాయే...
పరిరక్షించాల్సిన పాలకులే రాబందులై వ్యవసాయం నిర్వహించే రైతన్నల
వారి ఆశలు , ఆశయాలు అడియాసలాయే...
బడుగు బలహీన వర్గాలు వికాసం ఎక్కడ???

-కవితా రచన :బంట్రోతు రామాంజనేయులు ఎం ఏ,ఎంఏ,బి.ఎడ్,-
సద్దలోనిపల్లి గ్రామం, మల్దకల్ మం, జోగులాంబ గద్వాల జిల్లా,.



# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో ప్రజా గొంతుక /కేసముద్రం / అక్టోబర్/15 బుధవారం భారత మాజీ రాష్ట్రపతి మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా గా పేరుపొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు సందర్భంగా పాఠశాల రెస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ అబ్దుల్ కలాం జీవితమే ఓ ప్రేరణ సాధారణ కుటుంబంలో పుట్టి కఠిన శ్రమతో దేశానికి శాస్త్రవేత్తగా రాష్ట్రపతిగా సేవలు అందించారు విద్యార్థులు ఆయనలా పెద్ద కలలు కనాలి వాటిని నెరవేర్చే దిశగా కృషి చేయాలి కలాం చెప్పిన కలలు కనండి వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయండి అనే వాక్యాన్ని జీవితమంతా మంత్రంలా మార్చుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్య రహిత జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం

ఎస్పీ రోహిత్ రాజు పిలుపు'చైతన్యం' పేరుతో నెల రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 15 /కొత్తగూడెం: జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పిలుపునిచ్చారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలించడానికి, పోలీసుల ఆధ్వర్యంలో నేటి నుండి నవంబర్ 15వ తేదీ వరకు నెల రోజుల పాటు 'చైతన్యం' పేరుతో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన ప్రకటించారు. జిల్లాలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎస్పీ రోహిత్ రాజు కోరారు. ఈ చైతన్య కార్యక్రమంలో భాగంగా ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో 'చైతన్యం' పోస్టర్‌లను విడుదల చేశారు. పోలీసుల కార్యాచరణ, ప్రజల పాత్ర: మత్తుకు బానిసలవుతున్న యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోకుండా, వారిలో చైతన్యం నింపడమే ఈ కార్యక్రమం ఉద్దేశం ప్రత్యేక ప్రణాళిక: నెల రోజుల పాటు జిల్లాలోని గంజాయి హాట్‌స్పాట్స్‌లో నిత్యం తనిఖీలు నిర్వహిస్తారు. మత్తు పదార్థాలు సేవిస్తూ పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, వారిని సన్మార్గంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములై తమ సహకారాన్ని అందించాలని ఎస్పీ కోరారు. నిషేధిత గంజాయిని ఎవరైనా రవాణా చేస్తున్నా, విక్రయిస్తున్నా లేదా సేవిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఇల్లందు డీఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ తో పాటు ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రమాకాంత్, ఎస్ఐలు ప్రవీణ్, రామారావు తదితరులు పాల్గొన్నారు



# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే డా మురళీ నాయక్

నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ప్రజాగొంతుక/ కేసముద్రం/ అక్టోబర్ /15 కేసముద్రం మండలంలోని వెంకటగిరి గ్రామంలో ఎన్ఆర్ఆజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన గారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వైద్య సహాయం అందించేందుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఎంపీడీవో క్రాంతి కుమారి ఎమ్మార్వో వివేక్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు మాజీ జడ్పీటిసి బండారి వెంకన్న,ఆర్టీవో నెంబర్ రావుల మురళీ మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు,పంచాయతీరాజ్ ఏఈ పంచాయతీ కార్యదర్శి అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# నందిగామ మండలంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సుడిగాలి పర్యటన

అంగన్వాడీ భవనాలు, సీసీ రోడ్లకు శంకుస్థాపన నందిగామ, అక్టోబర్ 15(ప్రజా గొంతుక )నందిగామ మండల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని చంద్రయన్‌గూడ, మేకగూడ, రంగాపూర్ గ్రామాల్లో అంగన్వాడీ భవనాలు, సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహా, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, సీతారాములు, పర్వతాలు, పాండురంగారెడ్డి, అలాగే కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ు "ప్రజా సమస్యలను పరిష్కరించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేస్తాం" అన్నారు.

# నీట మునిగి వ్యక్తి మృతి..

ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 15 ) ప్రమాదవశత్తు మోటార్ పైపు సరిచేస్తూ మంజీర నదిలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కుర్తివాడలో చోటుచేసుకుంది. ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పక్రమొల్ల ఆబేద్ 53 గ్రామ శివారులో భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. పంట ఎండిపోవడంతో మోటార్ సరి చేయడానికి గ్రామానికి చెందిన మరో వ్యక్తితో కలిసి మంజీర నది ఒడ్డుకు చేరుకున్నారు. అక్కడ మోటర్ పైపు సరి చేస్తూ



ఆబేద్ నీతమునిగాడు. ఎంతటికి పైకి రాకపోవడంతో అక్కడే ఉన్న మరో వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మంగళవారం సాయంత్రం మంజీరా నదిలో వెతికినప్పటికీ మృతదేహం ఆచూకీ దొరకలేదు. బుధవారం ఉదయం మరోసారి వెతకగా ఆబేదు మృతదేహం లభ్యమైనది. ఆబేద్ భార్య సహనాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు



# త్రివేణిలో చట్టాలపై న్యాయ అవగాహన సదస్సు

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం త్రివేణి స్కూల్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నిన్న న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా నాయా అధికార సంస్థ ఖమ్మం సెక్రెటరీ కె.వి.చంద్రశేఖర్ రావు గారు మాట్లాడుతూ విద్యార్థుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఏదైనా న్యాయం సలహా నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి ఫోన్ చేసి సమాచారం పొందవచ్చునని ఎవరికైనా ఆర్థిక స్తోమత లేని యెడల ఉచిత న్యాయవాదిని అందిస్తామని విద్యార్థులు ఫోన్లకు ఆకర్షితులు కావద్దని ప్రభుత్వ రంగ సంస్థలలో కానీ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా మేము పనిచేస్తామని నిర్భయ చట్టం 2012 గురించి వివరించారు, విద్యార్థులు సరియైన క్రమశిక్షణలో పెరగాలని శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మైనర్లు బైకులు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని అలాగే ర్యాగింగ్ కు పాల్పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ ఎండి.ముస్తాఫ, క్యాంపస్ ఇంచార్జ్ జి. వి. చార్లెస్, న్యాయవాది హరి, ఉపాధ్యాయునికి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఆశాల మండల మహాసభ

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్

బోనకల్ మండల కేంద్రంలోని సిఐటియు ఆఫీసు నందు బోనకల్ మండలం ఆశా వర్కర్ల మండల మహాసభ రావణ సరోజినీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా బోనకల్ మండల సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, బూర్గుల అప్పచారి హాజరయ్యారు. వీరబాబు మాట్లాడుతూ ఆశాలకి ప్రభుత్వం రోజురోజు కొత్త పనులు అప్పజెప్తుంది కానీ వారి శ్రమ కు తగ్గ జీతాలు ఇవ్వడంలేదని, వీరి జీతాలు 18000గా పెంచాలని,గుర్తింపు కార్డులు మంజూరు చేసి ఇన్సూరెన్స్ వర్తింపచేయాలని, వీరిని పర్మనెంట్ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించాలని, మరణిస్తే వారి కుటుంబంలోని వారికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఇ .యశోద,యూ. ఉషా లను, కమిటీ సభ్యులుగా కె. అలివేలు, ఎం ప్రమీల ఎన్. రమాదేవిలను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో అనూష విజయలక్ష్మి, నారాయణమ్మ, సైదాబీ రాణి రత్నకుమారి కళావతి జయమ్మ, లీలా కుమారి లక్ష్మీ విజయ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతీబిసి ఉద్యమంలో భాగస్వామి కావాలి..18న బందుకు బిసి జెఏసి నేతల పిలుపు..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం బహుజనుల శక్తిప్రదర్శనలో ప్రతీఒక్క బిసిబిడ్డ బాగస్వామి కాలని బిసి జేఏసి నాయకులు పిలుపునిచ్చారు. బుదవారం ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు బిసి సంఘాల, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడారు. 18న రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు, వ్యాపారవాణిజ్య కేంద్రాలు, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు బందులో పాల్గొంటాయని తెలిపారు. చరిత్రలో మొట్టమొదటిసారి బిసిలు బందుకు పిలుపునిచ్చారన్న వారు దేశమంతా తెలంగాణవైపు చూసేలా బిసిబందు ఉండబోతుందని స్పష్టం చేశారు. రాజకీయాల్లో బిసిలకు 42శాతం వాటా ఇవ్వాల్సిందేనని తేల్చిచెప్పారు. రాబోయే కాలంలో విద్యా, ఉపాధి అవకాశాల్లో సైతం వాటాకోసం ఉద్యమాలు చేయబోతున్నట్లు ప్రకటించారు. బిసి బందుకు అన్ని రాజకీయ పార్టీలు, కులసంఘాలు మద్దతునిస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ సైతం ఉద్యమంలో పాలుపంచుకోవాలని నేతలు కోరారు. బిసి ఓట్లతో అగ్రవర్ణాలు సాగిస్తున్న రాజకీయ చదరంగానికి ఈ బందుతో సమాదానం చెప్పాలని బిసిలకు పిలుపునిచ్చారు. బిసిలంతా స్వచ్చందంగా బందులో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో బిసి సంఘాల నేతలు తాడూరి శ్రీమాన్, నల్లవెళ్ళి శంకర్, బిజెపినేత కావేటి రాజగోపాల్, సిపిఐ నాయకులు తాండ్ర సదానందం, కల్లెపల్లి అశోక్, తోట రాజ్ కుమార్, గుండేటి అయిలయ్య, కందుల సదాశివ్, కలవేణి రవి, సూత్రం పరమేశ్వర్, బొడ్డుపల్లి రాంమూర్తి, కందుల అశోక్, సొన్నాయిటంకం శివ, పొలం సతీష్ యాదవ్, చర్లపల్లి సురేష్ గౌడ్, సురేష్, సింగారపు రవికుమార్, వెండల అంజి, నేరెల్ల లక్ష్మయ్య, నవీన్, రమేష్, పదాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను రద్దు చేయాలి



వరికుప్పల మల్లేశం వలిగొండ అక్టోబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను రద్దు చేయాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు వరికుప్పల మల్లేశం అన్నారు బుధవారం ప్రజా గొంతుక ప్రతినిధితో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై బిజెపి కేంద్ర ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలన్నారు హైకోర్టుకు వెళ్లిన మాధవరెడ్డి బీసీ వ్యతిరేకి అని ఆయన అన్నారు ఈ.బీ.సీ తెచ్చినప్పుడు బీసీలు ఏమైనా అడ్డుపడ్డారా అని ఆయన మండిపడ్డారు మారిజర్వేషన్లపై మీకు ఎందుకంత కడుపు మంట అని ఆగ్రహం వ్యక్తం చేశారు అన్నదమ్ముల వలె ఉన్నటువంటి రెడ్డి బీసీల మధ్యల తగాధ సృష్టించిన మాధవరెడ్డి ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించాలన్నారు జనాభా ప్రకారం రిజర్వేషన్ ఉండాలంటే మీకెందుకు కడుపు మంట అని ఆయన అన్నారు



# మాగంటి సునీత నామినేషన్

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 15 ( ప్రజా గొంతుక ) తెలంగాణ రాష్టం జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ అభ్యర్థి గా పార్టీ అధినేత కేసీఆర్ ఆశీస్సులతో బుధవారం నామినేషన్ దాఖలు చేయడానికి నగరంలోని తెలంగాణ భవన్ నుంచి బయల్దేరిన బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు లు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి బయలుదేరివెళ్లారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం16అక్టోబర్2025

## రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ కు పూర్వవైభవం ..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో ఎ.ఐ.సి.సి పరిశీలకులు తమిళనాడు మాజీ ఎంపి డా. జయ కుమార్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావుముందుగా పెద్దపల్లి ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ లో ఎ.ఐ.సి.సి పరిశీలకులు డా. జయ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించిన ఎమ్మెల్యే విజయరమణ రావుఈ సందర్భంగా ఏఐసీసీ పరిశీలకులు, తమిళనాడు ఎంపీ డాక్టర్ జయ కుమార్ మాట్లాడుతూ.. ఏఐసీసీ నిర్ణయం హర్షించదగ్గదని, రాబోయే భవిష్యత్తు కాలంలో సమస్తవంతమైన నాయకుని ఎన్నుకోగలుగుతామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కిందిస్థాయి నుంచి వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, పిసిసి కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ నాయకత్వంతో అమలవుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గం లతో పాటు ధర్మపురి నియోజకవర్గం ధర్మారం గ్రామంలో కూడా అభిప్రాయ సేకరణ చేయనున్నట్లు వివరించారు. డిసిసి ఎన్నికకు ప్రతి కార్యకర్త స్వేచ్ఛగా పోటీ చేయవచ్చని, అయితే అభిప్రాయ సేకరణ అనంతరం అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని ఆయన వివరించారు. డిసిసి అధ్యక్షుని ఎంపిక దరఖాస్తు కోసం ఈ నెల 22 వరకు చేసుకోవచ్చని చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం కేంద్రానికి పంపిన బీసీ బిల్లు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు తేల్చకపోవడం సరి కాదన్నారు. అమలు కానీ 42% బిసి రిజర్వేషన్ అసెంబ్లీ తీర్మానం చేసిందని చెబుతున్న బిజెపి నాయకులు కేంద్రంలో నాయకత్వం వహిస్తున్న నరేంద్ర మోడీని నిలదీయాలన్నారు. అభిప్రాయ సేకరణతో పెద్దపల్లి జిల్లా డిసిసి ఏర్పాటు పారదర్శకంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. పార్టీ డి.సి.సి ఎంపిక ప్రజాస్వామ్య బద్ధంగా ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ జాతీయ భారత్ జోడో యాత్రతో మార్పు వచ్చిందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలని గ్రామీణ స్థాయి ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ నేషనల్ కో ఆర్డినేటర్ కేతూరి వెంకటేష్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రాజేష్, టీపీసీసీ ప్రోటోకాల్ సెక్రటరీ బసిత్, పార్టీ జనరల్ సెక్రటరీ కాశీపాక రాజేష్, మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక దామోదర్ రావు, ఆరే సంతోష్, మార్కెట్ చైర్మన్లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, గందు సంజీవ్, మరియు మండల పార్టీ అధ్యక్షులు కాడర్ల శ్రీనివాస్, చిలుక సతీష్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సామ రాజేశ్వర్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, సదయ్య, పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్, వేగోలపు అబ్బయ్య గౌడ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్, అసెంబ్లీ అధ్యక్షులు ముత్యాల నరేష్, మరియు మాజీ కౌన్సిలర్లు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఒక్క సీసీ కెమెరా వంద మందితో సమానం సీఐ గోవింద్ రెడ్డి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్లలోని కమలానగర్ కాలనీలో ప్రజల భద్రత, శాంతి, శ్రేయస్సు కోసం ఆధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం సీఐ గోవింద్ రెడ్డి కాలనీ వాసుల సమక్షంలో26 సీసీ కెమెరాలను ప్రారంభించారు సీఐ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ ఈ సీసీ కెమెరాల ద్వారా ప్రజల భద్రత, మరింత బలోపేతం అవుతుంది. నేరాలు క్షణాల్లో నిర్ధారించడానికిపాత్ర ముఖ్య భూమిక పోషిస్తాయి. రహదారి భద్రత, నేరాల నివారణ, చట్టవ్యవస్థ పర్యవేక్షణలో ఇవి ముఖ్యపాత్ర పోషించనున్నాయి. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలు నుండి మిమ్ములను మీరు రక్షించుకున్న వాళ్ళు అవుతారు. ఇలాంటి కార్యక్రమాలు అన్నీ కూడా ప్రజల సహకారంతో విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సీసీ కెమెరాలు అందరి సహకారంతోఏర్పాటు చేసి ప్రాంతాన్ని సేఫ్ జోన్ గా మార్చేందుకు చర్యలు కొనసాగిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కొత్త మురళీ గౌడ్, ఎస్ ఐ, పెద్ద ఎత్తున కాలనీ ప్రజలు పాల్గొన్నారు





## తిరుమల స్వామివారి ప్రసాదం అందజేత

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ప్రజలకు శాంతి, అభివృద్ధి, సుభిక్షం కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షమైలార్దేవ్‌పల్లి, అక్టోబర్ 15(ప్రజా గొంతుక) నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం అనంతరం స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలకుశాంతి, అభివృద్ధి, సుభిక్షం కలగాలి. ప్రజల సేవే నా ధర్మం. అభివృద్ధి పథంలో రాజేంద్రనగర్ ముందుకు సాగుతుంది," అన్నారు.ఈ సందర్భంగా నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ "ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రాధాన్యం. పెద్దగోల్కొండ గ్రామం సహా రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యేతో చర్చించాము. ఆధ్యాత్మికత, సామాజిక సామరస్యాన్ని పెంపొందించే దిశగా కృషి చేస్తామని" తెలిపారు.ఈ కార్యక్రమంలో గోకరి శ్రీశైలం గౌడ్, ఆనేగౌని శ్రీధర్ గౌడ్, మామిడి ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ శాంతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న భారతదేశం.ఎంపి. గడ్డం వంశీ.

ప్రజా గొంతుక న్యూస్ పెద్దపల్లి/రిపోర్టర్ నూక రాందాసు భారత దేశానికి చెందిన పార్లమెంట్ సభ్యులు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ , ఐక్యరాజ్యసమితి అడ్మినిస్ట్రేటివ్ , బడ్జెట్ సలహా కమిటీ (ఎ సి ఎ బి క్యూ ) చైర్పర్సన్ జూలియానా గ్యాస్పర్ రుయాస్, ఫైనాన్స్ %డ% బడ్జెట్ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ చంద్రమౌళి రామనాథన్ తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఐక్యరాజ్యసమితి ఆర్థిక పరిస్థితి, ముఖ్యంగా శాంతి భద్రతా కార్యకలాపాల నిధులపై విస్తృత చర్చలు జరిగాయని,భారత ప్రతినిధులు ప్రపంచ శాంతి పరిరక్షణలో భారతదేశం పోషిస్తున్న కీలక పాత్రను పునరుద్ఘాటిస్తూ, ఐక్యరాజ్యసమితి వ్యవస్థల్లో పారదర్శకత, బాధ్యత, సమర్థత వంటి అంశాలపై తమ సూచనలు అందించారని ఎం పి అన్నారు.ఈ సమావేశం ద్వారా అంతర్జాతీయ ఆర్థిక, పరిపాలనా వ్యవహారాల్లో భారతదేశ స్వరాన్ని మరింత బలంగా ప్రతిధ్వనింపజేసే దిశగా మరో ముఖ్యమైన అడుగు పడిందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ తెలియజేశారు.




## రైల్వే ఓవర్ బ్రిడ్జీ పక్క రోడ్డు నిర్లక్ష్యం: ప్రజలు ఇబ్బందులు

– గట్టయ్య, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి.. ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి–కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జీ సర్వీసు రోడ్డును పునరుద్ధరించాలని రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి గట్టయ్య పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన వీడియో విడుదల చేశారు, ఈ సందర్భంగా గట్టయ్య మాట్లాడుతూ, నాలుగేళ్ళుగా కూనారం రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అయితే, బ్రిడ్జీ పక్కనుండి వెళ్ళే సర్వీసురోడ్డును పునరుద్ధరించడం మాత్రం ప్రజాప్రతినిధులు, అధికారగణం మరిచిపోయారని అన్నారు. సర్వీసురోడ్డు చెడిపోవడం వల్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైల్వే ట్రాక్ మధ్యలో సైతం రోడ్డులేక వాహనాలు చెడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాదివాహనాల రాకపోకవల వల్ల దుమ్ము, ధూళి లేచి వాహనదారులతో పాటు చుట్టుపక్కల ప్రజలు సైతం అవస్థలు పడుతున్నాయని వివరించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించనట్లయితే నిరవధిక నిరాహార దీక్ష చేపడుతానని గట్టయ్య హెచ్చరించారు.





## ఖర్గేను మరోసారి పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి తో కలిసి ఢిల్లీలో భేటీ జడ్చర్ల, అక్టోబర్ 15 (ప్రజా గొంతుక) జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను మరోసారి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడి చికిత్స అనంతరం కోలుకున్న ఖర్గేను బుధవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో అనిరుధ్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్వర్ రెడ్డి తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఖర్గే ఆరోగ్యం పూర్తిగా కోలుకోవాలని, కాంగ్రెస్ పార్టీని దేశవ్యాప్తంగా మరింత బలోపేతం చేయాలని, రాబోయే బీహార్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలని ఆకాంక్షించామని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు.గతంలో కూడా అనిరుధ్ రెడ్డి బెంగుళూరులోని ఖర్గే నివాసంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ఆయనను పరామర్శించిన విషయం తెలిసిందే. పార్టీ అభివృద్ధి, నాయకుల ఏకత్వం, ప్రజా సంక్షేమం పై చర్చించామని ఈ సందర్భంగా తెలిపారు.

## గ్రామాల అభివృద్ధి యువతతోనే సాధ్యం.

గ్రామ సర్పంచి అభ్యర్థిగా ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా.బూరకొండ సత్తయ్య ముదిరాజ్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం నాయకులు భూరకొండ సత్తయ్య పత్రిక ప్రకటన చేస్తూ ఈ విధంగా మాట్లాడారు. నేటి రాజకీయ రంగంలో యువతకు అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని అన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందాలి అంటే యువతకు రాజకీయ రంగంలో అవకాశం కల్పించాలని కోరినారు. గ్రామాలలో వేలిముద్ర వేసే వ్యక్తులను సర్పంచి,జెడ్పిటిసి,ఎంపిటిసి అభ్యర్థులుగా నియమించే బదులు చదువుకున్న వ్యక్తులను యువతను సర్పంచి,జెడ్పిటిసి,ఎంపిటిసి అభ్యర్థులుగా నియమించేందుకు వివిధ రాజకీయ పార్టీ ముఖ్య నాయకులు యువతకు అవకాశం ఇచేలా ప్రయత్నం చేయాలని అన్నారు.చదువుకున్న నేటి యువత చేతుల్లోనే గ్రామాల అభివృద్ధి ఉన్నదని అన్నారు.రాబోయే కాలంలో కాబోయే యువ రాజకీయ నాయకులు యువతనే వారి చేతుల్లోనే రాజకీయం ఉన్నదని తెలిపారు.కాబట్టి గ్రామాల అభివృద్ధి చెందాలి అంటే చదువుకున్న యువతకు రాజకీయ రంగంలో చోటు కల్పించి అభ్యర్థులుగా నియమించాలని కోరినారు.కుల్కచర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నాకు ఒక్క అవకాశం కల్పించండి.ఈ గ్రామానికి సేవ చేసి మరింత అభివృద్ధి పరిచేందుకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.





## బోజెర్వు పాఠశాలలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే అవగాహన సదస్సు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 15 అక్టోబర్ 2025.చెన్నారావుపేట మండలం బోజెర్వు గ్రామంలో గల పాఠశాలలో , అక్టోబర్ 15న, గ్లోబల్ హ్యాండ్‌వాషింగ్ డే సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎర్ర రవీందర్ అధ్యక్షతన , సైన్స్ టీచర్ పరమేశ్వర్ కార్యక్రమం పై పిల్లలకు అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు, మన జీవితాన్ని మార్చే ముఖ్యమైన అలవాటని , మన కంటికి కనపడని క్రిములు మన చేతులపై నిరంతరం ఉంటాయని , మనం సరిగా చేతులు కడుక్కోకపోతే, ఈ క్రిములు మన కడుపులోకి వెళ్లి జబ్బులను కలిగిస్తాయని , ముఖ్యంగా డయేరియా , జలుబు వంటి వ్యాధులు కలుగజేస్తాయని , సబ్బుతో చేతులు కడుక్కోవడం అనేది అత్యంత చవకైన, సులువైన మరియు శక్తివంతమైన టీకా! అని చెప్పారు. తినే ముందు, తిన్న తర్వాత చేతులు కడుకోవాలని , టాయిలెట్ తర్వాత, శుభ్రంగా కాళ్ళ చేతులు కడుక్కోవాలని , సరైన పద్ధతిలో చేతులు కడుక్కోవడం , ఆరోగ్యంగా ఉండడం , మీ స్నేహితులకు, ఇంట్లో వాళ్లకి మంచి అలవాట్లు నేర్పడం ,అందరూ ఆరోగ్యంగా, సురక్షితంగా ఉండేవిధంగా పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రాజు, శ్వేతాశ్రీ ,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఇందిరమ్మ రాజ్యం లో పెరుకే ప్రజా పాలన





జగిత్యాల జిల్లా అక్టోబర్ 15 ప్రజా గొంతుక న్యూస్ కాంగ్రెస్ ప్రజా పాలనలో కార్మికుల పొట్టగోట్టొద్దని, ఇందిరమ్మ రాజ్యంలో కార్మికులకు ఒరిగిందేమీ లేదని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ అన్నారు. ఈరోజు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ సిఐటీయు జగిత్యాల జిల్లా నాలుగో మహాసభ గొల్లపల్లి మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్ లో జరిగింది మహాసభ ప్రారంభం సూచికగా సిఐటియు పథకావిష్కరణలు యూనియన్ జిల్లా అధ్యక్షులు కోమటి చంద్రశేఖర్ చేశారు అనంతరం జరిగిన మహాసభకు జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్ అధ్యక్షతన వహించారు ఈ సందర్భంగా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు నిత్యం గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు,డంపింగ్ యార్డ్స్, హరితహారం, వైకుంఠధామాలు,పల్లె పకృతి వనాల నిర్వహణతో పాటు పల్స పోలియో, ఓటరు నమోదు, ఎన్నికల నిర్వహణ లాంటి ప్రభుత్వ కార్యక్రమాలలో పనులు చేస్తున్నారు. ప్రజలకు కరోనా, డెంగ్యూ, మలేరియా లాంటి అంటువ్యాధులు ప్రభలినా, ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా. నిరంతరం సేవలందిస్తున్నారు. అటువంటి కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు గాలికొదిలేస్తున్నాయి. అట్టడుగు పంచాయతీ సిబ్బందికి మా యూనియన్ అండగా నిలబడి అనేక ఆందోళనా-పోరాటాలు, సమ్మెలు చేసి అనేక హక్కులను సాధించి పెట్టింది. ఐనా వారు మరెన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు.పంచాయతీ సిబ్బందికి నష్టదాయకమైన, పని భారాన్ని పెంచి వారిని బానిసలుగా మార్చే మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, జీవో నెం.51 సవరణ, కేటగిరీలను కొనసాగించడం, వేతనాలను 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకరావడం, వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, అర్హత కల్గిన వారికి ప్రమోషన్లు ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్, ఇన్సూరెన్సు సౌకర్యం, ఇండ్లు, ఇళ్ళ స్థలాలు, కారోబార్, బిల్ కలెక్టర్లు, గుమస్తాలకు స్పెషల్ స్టేటస్ ఇలాంటి అనేక సమస్యల పరిష్కారానికై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.జిల్లా గౌరవాధ్యక్షులు గా పులి మల్లేశం, జిల్లా అధ్యక్షుడుగా కొమటి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జంగిలి ఎల్లయ్య, కోశాధికారి గా నేరళ్ళ మోహన్, ఉపాధ్యక్షులు గా న్వాతరి మల్లవ్వ, గుడిసె దేవయ్య,శాతల్ల రాజెందర్ , సహాయ కార్యదర్శులు గా సురుగు నవిన,మాలోతు రాజు నాయక్,వడ్కపురం రాజయ్య లతో పాటు 14 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వెల్మలపల్లి వెంకట చారి, నాయకులు కనికరపూ సత్తయ్య,సిరివెల్లి సాయి, జోగవ్వ, లక్ష్మీ నారాయణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు



# నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ కు వినతి

చౌటుప్పల్ :(ప్రజా గొంతుక న్యూస్) నిషేధిత జాబితా నుంచి మా భూములను తొలగించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ ఆధ్వర్యంలో అల్లాపురం రైతులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ పరిధిలోని సర్వేనెంబర్ 106లో న్ రైతులకు పట్టా భూములున్నాయని,2018లో రైతులకు పాస్ బుక్కులు ఇచ్చారని పేర్కొన్నారు. పట్టాదారు పాస్ బుక్కులు వచ్చి దాదాపు 8సంవత్సరాలు అవుతున్నా, అవసరమైన రైతులు తమ భూములను అమ్ముకోవడానికి వీలు లేకుండా నిషేధిత జాబితాలో చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేనెంబర్ 106ను పూర్తిస్థాయిలో సర్వే చేసి నిషేధిత జాబితా నుంచి తొలగించాలని విన్నవించారు. కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, అల్లాపురం తాజా మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు అర్థ వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో అల్లాపురం గ్రామ రైతులు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ హనుమంతరావును కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఏడి, ఆర్డీవోలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు స్పందిస్తూ రాచకొండ పరిధిలోని సర్వేనెంబర్ 106ను సర్వే నెంబర్ ను పూర్తిస్థాయిలో సర్వే చేయించి, రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వాళ్ళు అల్లాపురం గ్రామ రైతులు వరకాంతం రవీందర్ రెడ్డి, ముత్యాల కృష్ణారెడ్డి, సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, సింగిరెడ్డి జంగారెడ్డి, సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల ప్రతాపరెడ్డి, భూతం లింగస్వామి, భూతం యాదయ్య, బొడ్డు జంగయ్య తదితరులున్నారు.

# అగ్రవర్ణాల కుట్రలను సహించం...ఇక బీసీ సమాజం మోసపోదు




రాబోయే మూడేళ్లలో బీసీలదే రాజ్యాధికారం టిఆర్పి అధ్యక్షుడు , ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం వందమందికి పైగా పార్టీలో చేరిన సభ్యులు షాద్ నగర్. ప్రజా గొంతుక షాద్‌నగర్ పట్టణంలో బీసీ ఐక్యతా స్ఫూర్తి మరింత బలపడుతోంది. టిఆర్పి పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీల చైతన్యమే భవిష్యత్తు రాజకీయ దిశను నిర్ణయిస్తుందని అన్నారు.బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని హోటల్ గోదావరి సమీపంలో నిర్వహించిన బీసీ ఆత్మగౌరవ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ఆధ్వర్యంలో వందమందికి పైగా కొత్త సభ్యులు టిఆర్పి పార్టీలో చేరారు.మల్లన్న వారిని కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం మాట్లాడుతూ మల్లన్న మాట్లాడుతూ....బీసీల ఆత్మగౌరవం, రిజర్వేషన్లు, రాజ్యాధికారం కోసం పోరాడే పార్టీగా టిఆర్పి రూపొందింది.78 ఏళ్ల పరిపాలనలో బీసీలు రాజాధికారానికి దూరంగా ఉంచబడ్డారు. కానీ ఇక పరిస్థితులు మారాయి. గ్రామ స్థాయిలోనుంచి రాష్ట్ర స్థాయివరకు బీసీలు చైతన్యవంతంగా ఐక్యమవుతున్నారు.రాబోయే మూడేళ్లలో తెలంగాణలో బీసీలదే రాజ్యాధికారం స్పష్టం చేశారు. తాను నేతృత్వం వహిస్తున్న టిఆర్పి పార్టీ బీసీల హక్కుల కోసం కడపటి దాకా పోరాడుతుందని మల్లన్న స్పష్టం చేశారు.బడుగు బలహీన ప్రజల హక్కుల కోసం నిలబడుతుంది. ఈ పోరాటం కేవలం రాజకీయమే కాదు.సామాజిక సమానత్వం కోసం కూడా అని ఆయన తెలిపారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ వైపు బీసీలు ముగ్గు చూపుతున్నారని , 78 ఏళ్లకాలంలో అగ్రవర్ణ కులాల బిసి సమాజాన్ని మోసం చేస్తున్న తీరును పసిగట్టారని, చరిత్రలో వివిధ పార్టీల జెండాలు మోసం ,కానీ ప్రస్తుతం బీసీ ల జెండాలు మోస్తున్నాం. రాబోయే మూడేళ్ల కాలంలో ముఖ్యమంత్రి సీటు అధిరోహించి అసెంబ్లీ, మండలి, కార్పొరేషన్ సీట్లు సాధించి పదిలం చేసుకుంటామని, అగ్రవర్ణ కులాలు తమపై కుట్రలు కుతంత్రాలు చేస్తే, బిసిల హక్కులు కాలరాస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.అనంతరం శ్రీధర్ వర్మ మాట్లాడుతూ... బీసీల చైతన్యం కోసం గ్రామ గ్రామాలలో కార్యచరణ రూపొందించి, రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్పి నాయకులు నీరాటి ఆంజనేయులు, గుడాల గిరిబాబు , జనార్దన్, రంగారెడ్డి జిల్లా బీసీ మహాసభ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ, సోలిపేట శంకర్ ముదిరాజ్, నర్సింలు, గణేష్, యాదగిరి, రవి, శేఖర్,కూతలి వేణుగోపాల్, రామచందర్, కె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అద్భుతాలు చేయాలి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

పులి పిల్ల భవ్యతేజిని సత్కరించిన జర్నలిస్టులు కేపీ, లక్కకాకుల రమేష్‌కుమార్ఇలాంటి ప్రతిభావంతులకు అండగా ఉంటామని హామీకొందుర్గు, అక్టోబర్ 15 (%జూతీఖుయిఖు%గొంతుక )అతి చిన్న వయసులోనే పులి పిల్లలా అద్భుతాలు చేసి చరిత్ర సృష్టించడం సాధారణ విషయం కాదని, ఇలాంటి ప్రతిభావంతులు దేశానికి గర్వకారణమని జర్నలిస్టులు కేపీ, లక్కకాకుల రమేష్‌కుమార్ అన్నారు. కొందుర్గు మండల కేంద్రానికి చెందిన జిల్లెల్ల జంగయ్య కుమార్తె భవ్య తేజి అండర్%-%17 విభాగంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో రెండు బంగారు, ఒక వెండి పతకం సాధించిన నేపథ్యంలో బుధవారం జర్నలిస్టులు ఆమెను ఘనంగా సత్కరించారు.జంగయ్య తన కూతురుతో కలిసి జర్నలిస్టు కేపీ స్వగృహానికి చేరుకుని బాలికను పరిచయం చేశారు. ఈ సందర్భంగా భవ్య తేజిని శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు.కేపీ, లక్కకాకుల రమేష్‌కుమార్ మాట్లాడుతూభవ్య తేజి లాంటి బాలికలు క్రీడారంగంలో అద్భుతాలు చేసి దేశానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాలి. తాను ఎంచుకున్న మార్గంలో మరింత పట్టుదలతో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఇలాంటి ప్రతిభావంతులకు మా పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుంది, అని తెలిపారు.బాలికలు యుద్ధ విద్యలు, క్రీడలు వంటి రంగాల్లో ముందుకు రావడం సమాజానికి స్ఫూర్తిదాయకమని, తల్లిదండ్రులు ఇలాంటి ప్రతిభను ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాత్రికేయులు, స్నేహితులు పాల్గొన్నారు.

# కండరాల క్షీణిత బాధితులకు ఎమ్మార్వో చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండల పరిధిలో జయ శ్రీ ఫంక్షన్ హాల్ నందు సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన కర్నాటి స్వప్న అనిల్ దంపతుల సహకారంతోని చౌటుప్పల్ చుట్టూరా ఉన్న 50 మంది కండరాల క్షీణత వెన్నుముక మరియు తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఒక్కొక్కరికి 2000 రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులు ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మార్వో మీరాబాయి గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల మాట్లాడుతూ బాధితుల సమస్యలు వివరిస్తూ నిత్య నరకయాతన ఒకరి మీద ఆధారపడి జీవించే జీవనశైలి ఒకరి సహకారం లేనిది కాలు చేయి కూడా కదపలేని పరిస్థితి సొంతంగా ఏ పని చేస్తూ లేరు వివరించారు ఈ నిత్యవసర సరుకులతో దీపావళి పండుగ ముందే వచ్చిందని సంబరపడ్డారు భరోసా కల్పించిన మనసున్న దాతకు కృతజ్ఞత తెలిపారు అలాగే ఎమ్మార్వో గారికి కొంత స్థలం మా బాధితుల కోసం కేటాయించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది స్థానిక ఎమ్మార్వో గారు మాట్లాడుతూ ధైర్యంగా ఉండండి అధైర్య పడొద్దు చదువుకునే వాళ్లు ఇంకా బాగా చదవండి చదివే మనకు మన ఎదుగుదలకు ఉపయోగపడుతుంది మీరు కోరినట్టుగా ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో దివ్యాంగులు కోఆర్డినేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు. సివియర్ డిజాబిలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా బాలకృష్ణ కత్తుల అధ్యక్షులు967621965




# ఓదెలలో మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలో మాదకద్రవ్యాల వినియోగ నష్టాలపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎఫ్ ఆర్ ఓ స్వర్ణ లత మాట్లాడుతూ, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవగాహన పెంచడానికి ప్రత్యేక ప్రచార వాహనం ఏర్పాటు చేయబడింది. అదనంగా, ఇద్దరు ప్రతిభావంతుల కళాకారులు పాటల రూపంలో స్లోగన్స్ ద్వారా సందేశాన్ని సమర్థవంతంగా ప్రజలకు చేరవేశారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమం సజీవంగా, ఆకర్షణీయంగా జరిగి యువతలో మానసిక మరియు సామాజిక ప్రభావం చూపించిందని పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం16అక్టోబర్2025

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి... మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విధంగా రికార్డు స్థాయిలో వానాకాలం పంట కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్వతంత్ర భారత దేశ చరిత్రలో అత్యధికంగా వరి పంట సాగు విస్తీర్ణం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. రాబోయే వానాకాలం అత్యధికంగా పంట కొనుగోలు తెలంగాణ రాష్ట్రం చేయబోతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ధాన్యం రవాణా కాంట్రాక్ట్ ఖరారు చేసే ముందు సరిపడ వాహనాల సరఫరా చేసేందుకు అర్హత ఉందో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని మంత్రి సూచించారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగుల, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేరకు శిక్షణ అందించాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదురుచూసే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు. గతంలో దురదృష్టవశాత్తు కొనుగోలు కేంద్రం వద్ద ఒక రైతు మరణించారని అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల ఆసక్తి దృష్ట్యా ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు జిల్లా స్థాయిలో అవసరమైతే మిల్లర్లకు కొంత మినహాయింపు ఇవ్వాలని మంత్రి సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించుకోవాలని, 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం డబ్బులు, బోనస్ 48 నుంచి 72 గంటల లోగా రైతులకు ఖాతాలలో జమ చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు బాగా జరుగుతుందని ప్రభుత్వానికి మంచి పేరు ఉందని, గత రెండు సంవత్సరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్ మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోలు చేసేందుకు కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను వరి కోతల కంటే ముందుగానే ప్రారంభించాలని అన్నారు. దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లాల్లో గన్ని బ్యాగుల, ధాన్యం రవాణా ఏర్పాట్లు, ధాన్యం సెంటర్ లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రమ పద్ధతిలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చేలా చూడాలని అన్నారు. లిసీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో చేసిన పంట కొనుగోలు కంటే అదనంగా, పంజాబ్ ,హర్యానా వంటి రాష్ట్రాలకు దీటుగా తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. దాన్యం కొనుగోలు క్రమ పద్ధతిలో జరిగేలా జిల్లాల్లో ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు. 2025 వానాకాలంలో మన దగ్గర 66 లక్షల 80 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరుగుతోందని, కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనాతో కొనుగోలు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల (40 లక్షల సన్న రకం, 40 లక్షల దొడ్డు రకం రకం) ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ వద్దని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వస్తువులు కల్పించాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఒకే చోట కొనుగోలు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని , సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## బిసి జెఎసి చేపట్టిన 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్ కు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్/ అక్టోబర్15 భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, సంపూర్ణ మద్దతుబీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు :అశ్వాపురం మండలం, బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'-(బిసి జెఎసి) 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ లో ప్రత్యక్షంగా రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొంటామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు. తెలిపారు. ఈనపల్లి పవన్ సాయి అధ్యక్షతన జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదవ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు.రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీని భూస్థాపితం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఐ మండల సహాయ కార్యదర్శులు, మేలపురం సురేందర్ రెడ్డి, కొండపర్తి ప్రసాద్, రాయపూడి రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి, మల్లబోయిన లింగయ్య, ముత్తబోయిన వెంకటేశ్వర్లు,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కనపల్లి నాగేంద్రబాబు, ఇరుగు శ్రీకాంత్, కొత్తపల్లి సత్యనారాయణ, సబ్కా పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు




## బీసీల రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను రద్దు చేయాలి

వరికుప్పల మల్లేశం వలిగొండ అక్టోబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేయాలని బీసీల రిజర్వేషన్లు న్యాయమైన ధర్మమైన డిమాండ్ అని బీసీ 42% రిజర్వేషన్లతోనే ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా కార్యదర్శి వరికుప్పల మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ప్రజా గొంతుక ప్రతినిధితో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై బిజెపి కేంద్ర ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలన్నారు. హైకోర్టుకు వెళ్లిన మాధవరెడ్డి బీసీ వ్యతిరేకి అని ఆయన అన్నారు. అగ్రకులాలకు %జుబొా% రిజర్వేషన్స్ తెచ్చినప్పుడు బీసీలు ఏమైనా అడ్డుపడ్డారా అని ఆయన మండిపడ్డారు. బీసీల రిజర్వేషన్లపై కొంతమంది చీడపురుగుల లాంటి కొద్ది మంది వ్యక్తులు మాత్రమే కుట్రలు చేసి కోర్టుల ద్వారా అడ్డుకోవాలని చూస్తున్నారు.మా పై ఆ కొద్ది మందికి ఎందుకంత కడుపు మంట అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదమ్ముల వలె ఉన్నటువంటి రెడ్డి బీసీల మధ్యల తగాధ సృష్టించిన మాధవరెడ్డి సమాజాన్ని గందరగోళం చేయాలని చూస్తున్నారని. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి తక్షణమే కోర్టులలో వేసిన కేసులు వెనక్కి తీసుకొని బీసీల న్యాయమైన వాటాలు అడ్డు రావొద్దని పేర్కొన్నారు.



## ఆధ్యాత్మిక సేవల గుర్తింపులో తెలంగాణకు ప్రాధాన్యత

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు శ్రీశైలం అభివృద్ధి బోర్డు సభ్యుడు చిలివేరి కాశీనాథ్‌కు ఘన సన్మానం షాద్‌నగర్, అక్టోబర్ 15 (ప్రజా గొంతుక)తెలంగాణ ప్రాంత నాయకులకు ఆధ్యాత్మిక రంగంలో గుర్తింపు లభించడం గర్వకారణమని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణకు చెందిన ప్రముఖులకు దేవాలయాల అభివృద్ధి బోర్డుల్లో అవకాశాలు కల్పించడం ఆనందదాయకమని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు బక్కని నర్సింలు అన్నారు.శ్రీశైలం పవిత్ర జ్యోతిర్లింగ క్షేత్ర అభివృద్ధి బోర్డులో సభ్యుడిగా తెలంగాణ ప్రాంతానికి చెందిన చిలివేరి కాశీనాథ్ నియమితులైన నేపథ్యంలో జానంపేట శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఘన సన్మానం నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వచనాలతో బక్కని నర్సింలు కాశీనాథ్‌కు శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ ు "ఆధ్యాత్మిక సేవలలో తెలంగాణ ప్రతినిధులు చోటు దక్కించుకోవడం చారిత్రాత్మకం. గతంలో సీఎం చంద్రబాబు నాయుడు సదుద్దేశంతో నాకు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా అవకాశం ఇచ్చారు. అనంతరం తెలంగాణకు చెందిన నర్సిరెడ్డిని కూడా టీటీడీ బోర్డులో నియమించారు. అలాగే సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శ్రీపతి రాజేశ్వరరావు కుమారుడు శ్రీపతి సతీష్‌ను కాణిపాకం దేవాలయ అభివృద్ధి కమిటీకి నియమించడం సంతోషకరం," అన్నారు.అలాగే తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రెస్ కోఆర్డినేటర్ ప్రకాష్ రెడ్డిని శ్రీకాళహస్తీశ్వర బోర్డు సభ్యుడిగా నియమించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలు రాజకీయంగా వేరు అయినప్పటికీ ఆధ్యాత్మికంగా ఒకటేనని, తెలుగు ప్రాంతాల అభివృద్ధి పట్ల సమదృష్టితో వ్యవహరిస్తున్న చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సన్మాన కార్యక్రమంలో స్థానిక నాయకులు, దేవస్థానం కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## ఈనెల 18న బీసీ రాష్ట్ర బంద్ విజయవంతం చేయండి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 15 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ సాధన కోసం ఈనెల 18వ తేదీన జరిగే రాష్ట్ర బంద్ కు మద్దతుగా మండలంలోని బీసీ కులాల నాయకులు రాజకీయ పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండలంలోని బీసీ సీనియర్ నాయకులు అన్ని కుల సంఘాల అధ్యక్షులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు



# సంతాపూర్ గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం

సహాయక చర్యల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ బి.అంజయ్య కేశంపేట్, అక్టోబర్ 15 (ప్రజా గొంతుక) రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండలం సంతాపూర్ గ్రామ శివారులో మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చేగుంట నుండి సంతాపూర్ వైపు వెళ్తున్న కోడి దాణా లోడుతో వెళ్తున్న డీసీఎం వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ తృటిలో ప్రాణాలతో బయటపడగా, స్వల్ప గాయాలు అయ్యాయి.విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ బి. అంజయ్య వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు గ్రామస్థులు కూడా సహాయం అందించారు. అదృష్టవశాత్తు ప్రాణ నష్టం జరగకపోవడం ఊరికి ఊరట కలిగించింది.ఈ సందర్భంగా బి. అంజయ్య మాట్లాడుతూ గ్రామ పరిసర రహదారులపై భారీ వాహనాలు తరచూ ప్రయాణిస్తున్నందున అధికారులు రహదారి మరమ్మత్తులు, సైగల ఏర్పాటు వంటి భద్రతా చర్యలు తీసుకోవాలి,అని కోరారు.సహాయక చర్యల్లో నర్సిరెడ్డి, కేశవులు, దుర్గం నారాయణ, బాల్‌రెడ్డి, యాలాల శేఖర్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, కోరెమోని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




# నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటలలో

## రైస్ మిల్లులకు తరలించాలి.. జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటలలో మద్దతు ధరకు కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ డి. వేణు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ఓపెన్ చేయాలని, ఒకేసారి ధాన్యం భారీగా రాకుండా క్రమ పద్ధతిలో వచ్చేలా చూడాలని అన్నారు. మన కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేసి 24 గంటల లోగా రైస్ మిల్లులకు తరలించి ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి వేగవంతంగా జరిగేలా పటిష్ట వ్యవస్థను పౌరసరఫరాల సంస్థ సిద్ధం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరత రాకుండా చూడాలని అన్నారు. ప్రతి మండలంలో హార్వెస్టర్లతో వ్యవసాయ విస్తరణ అధికారులు సమావేశం నిర్వహించి వరి కోతల సమయంలో పాటించాల్సిన నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. నవంబర్ చివరి వరకు పెద్దపల్లి జిల్లాలో 2 లక్షల పైగా మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేలా కార్యాచరణ ఉండాలని అన్నారు.నవంబర్ నెలలో ప్రతిరోజు మన పెద్దపల్లి జిల్లాలో 10 నుంచి 12 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలు కురిసే సమయంలో టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కన్నతల్లి, తమ్ముళ్లపై దాడి కేసులో నిందితుడికి జైలు శిక్ష

జగిత్యాల జిల్లా అక్టోబర్ 15 ప్రజా గొంతుక న్యూస్ కన్నతల్లి, తమ్ముళ్లపై దాడి చేసిన కేసులో నిందితుడు ఎర్ర అక్షయ్ కుమార్‌కు 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.1,000/- జరిమానా విధిస్తూ, ధర్మపురి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి ఏగి జానకి ఈ రోజు తీర్పు వెలువరించారు.ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంతపూర్ గ్రామానికి చెందిన ఎర్ర కళావతి అనే మహిళ, భర్త మరణించిన తర్వాత తన పెద్ద కుమారుడు అక్షయ్ కుమార్ తరచుగా డబ్బులు అడుగుతూ గొడవలు పెట్టడం, తల్లి మరియు తమ్ముళ్లపై దాడి చేయడం కొనసాగించేవాడని తెలిపింది.అతని వేధింపులు భరించలేక కళావతి తన తల్లి ఇంటికి వెళ్లింది. ఈ సందర్భంలో, 04.10.2020 రాత్రి సుమారు 9.00 గంటల సమయంలో అక్షయ్ కుమార్ తన స్నేహితులతో కలిసి అక్కడికి వెళ్లి, తన తల్లిని మరియు తమ్ముళ్లైన సంజయ్, ఉదయ్ కుమార్‌లను దూషిస్తూ, దాడి చేయడం జరిగింది.ఈ ఘటనపై బాధితురాలు కళావతి ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఎస్ ఐ ఇ కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానానికి హాజరుపరిచారు. విచారణ అనంతరం కోర్టు నిందితుడు ఎర్ర అక్షయ్ కుమార్ (21 సంవత్సరాలు) కు 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.1,000/- జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించింది.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటానికి కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్ ఎస్ఐ మరియు కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ అభినందించారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు.. అదనపు కలెక్టర్ డి.వేణు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యల పై ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బనావత్ వనజ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,,చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, హాస్టల్స్ (ప్రభుత్వ, ప్రైవేట్) లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని, విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో ఎక్కడ డ్రగ్స్, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మాజీ ఉపసర్పంచ్ గంగుల రమేష్ మృతి.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి . ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 15 ) చిన్న శంకరంపేట మండలంలోని మడుర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంగుల రమేష్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాల మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి మాడుర్ గ్రామానికి చేరుకొని గంగుల.రమేష్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపారు. గంగుల రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. వీరితోపాటు తాజా మాజీ జెడ్పిటిసి మాధవి, మండల పార్టీ అధ్యక్షులు పట్లూరి. రాజు,మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు,నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# కంపెనీని కాపాడేందుకు పేద రైతుల పొట్టగొడతారా

– సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని దివిస్ లాబొరేటరీస్ పరిశ్రమను కాపాడేందుకు పేద రైతుల పొట్టగొడతారా అని సిపిఐ జాతీయ కార్యదర్శి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. నేడు చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ప్రకారం భూములు కోల్పోతున్న రైతుల భూములను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిబూల్ ఆర్ ను ఆశాస్త్రీయంగా ఓ ఆర్ ఆర్ రోడ్డు నుంచి 40 నుంచి 60 కిలోమీటర్లు తీసుకొని చౌటుప్పల్ కు ఉత్తర దక్షిణ ప్రాంతంలో 28 కిలోమీటర్లు ఎందుకు కుదించారని ఆయన నిలదీశారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను పాము వంకర లాగా తిప్పుతూ ఒకచోట 50 కిలోమీటర్లు మరోచోట 60 కిలోమీటర్లు చౌటుప్పల్ దగ్గరికి వచ్చేసరికి 28 కిలోమీటర్లు ఎన్ని రకాలుగా మార్చడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో బయట పెట్టాలన్నారు.%శీతీతీ% నుండి త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ సమాంతర దూరం నుంచి మార్చాలన్నారు. ప్రస్తుత అలైన్మెంటు దివిస్ ఫార్మా కంపెనీ కాపాడడం కోసమే మార్చినట్టు తెలుస్తుందన్నారు. ఫార్మా కంపెనీల కోసం కాకుండా పేద రైతులను దృష్టిలో పెట్టుకొని శాస్త్రీయంగా అలైన్మెంట్ చేయాలని, సన్న చిన్న కారు రైతులను నాశనం చేసి వారి శవాలపై రోడ్లు నిర్మిస్తామంటే చూస్తూ ఊరుకోమన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో ప్రస్తుత అలైన్మెంట్ మూలంగా విలువైన భూములను ఇండ్లు తమ ఫ్లాట్లకు కూడా భారీ నష్టం వాటిల్లుతుందని, త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ 60 కిలోమీటర్ల దూరానికి మార్చాలని అక్కడ కూడా భూమి పోయే రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూమికి భూమి ఇవ్వాలని లేని ఎడల బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం 3రెట్లు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. అలాగే త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల సమస్యలపై శాసనమండలి సమావేశంలో చర్చిస్తామని, ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలియజేశారు. అలాకాకుండా ఫార్మా కంపెనీల కొమ్ము కోస్తూ పేద రైతుల జీవితాలతో చెలగాటం ఆడాలని చూస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శి సత్యనారాయణ, భూ నిర్వాసితులు చింతల దామోదర్ రెడ్డి,సీపీఐ%అ% జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి,కురిమిద్దె శ్రీనివాస్,బోడ సుదర్శన్, కళ్లెం కృష్ణ,ఎండి ఇమ్రాన్,పెరబోయిన మహేందర్, పగిల్ల మోహన్ రెడ్డి,పిల్లి శంకర్, కొండూరి వెంకటేష్, ఉడుత రామలింగం, బద్దుల సుధాకర్, భూ నిర్వాసితులు సందగల మల్లేశం, జాల శ్రీశైలం, బోరం ప్రకాష్ రెడ్డి, గుండెబొయిన వేణు, మార్గం నరసింహ, సుర్కంటి శశికళ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.హబ్



# నీట మునిగి వ్యక్తి మృతి

ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 15 ) ప్రమాదవశత్తు మోటార్ పైపు సరిచేస్తూ మంజీర నదిలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కుర్తివాడలో చోటుచేసుకుంది. ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పక్రమొల్ల ఆబేద్ 53 గ్రామ శివారులో భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. పంట ఎండిపోవడంతో మోటార్ సరి చేయడానికి గ్రామానికి చెందిన మరో వ్యక్తితో కలిసి మంజీర నది ఒడ్డుకు చేరుకున్నారు. అక్కడ మోటర్ పైపు సరి చేస్తూ ఆబేద్ నీతమునిగాడు. ఎంతటికి పైకి రాకపోవడంతో అక్కడే ఉన్న మరో వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మంగళవారం సాయంత్రం మంజీరా నదిలో వెతికినప్పటికీ మృతదేహం ఆచూకీ దొరకలేదు. బుధవారం ఉదయం మరోసారి వెతకగా ఆబేదు మృతదేహం లభ్యమైనది. ఆబేద్ భార్య సహనాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం16అక్టోబర్2025

# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వరి పంట కొనుగోలు చేయాలి... అదనపు కలెక్టర్ డి.వేణు





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచా తప్పకుండా పాటిస్తూ మద్దతు ధర పై వరి పంట కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 నుంచి 72 గంటల్లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు గల వరి పంటను మాత్రమే కొనుగోలు చేయాలని, ఎవరి దగ్గర నుంచి ఎటువంటి ఒత్తిడి వచ్చిన నాణ్యతలేని పంట కొనుగోలు చేయవద్దని అదనపు కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లకు సూచించారు. ప్రతిరోజు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఓపిఎంఎస్ లో ట్యాబ్ ఎంట్రీ పూర్తి కావాలని అన్నారు. కోనుగోలు చేసిన పంటకు చెల్లింపులు రైతులకు 48 నుంచి 72 గంటల వ్యవధిలో గంటల్లో జరరుగుతాయని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు గన్ని బ్యాగులు.. మొదలకు సామాగ్రి అందుబాటులో ఉందో లేదో పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సామాగ్రి కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. వాతావరణ శాఖ సూచనలు గమనించాలని, ఈ అంశాన్ని రైతులకు చేరేలా వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రాప్ బుకింగ్ ప్రకారం సన్న వడ్లు వేసిన రైతుల వివరాలు అందించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు, దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సన్న వడ్లు సంచులకు రెడ్ ట్యాగ్, దొడ్డు వడ్ల సంచులకు గ్రీన్ కలర్ ట్యాగ్ వేయాలని అన్నారు. వరి కోతల ప్రకారం అవసరమైన కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. పంట కోతలు జరుగుతున్న నేపథ్యంలో హార్వెస్టర్లతో కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సమావేశం నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్ని సంచులకు ట్యాగ్, సెంటర్ నెంబర్ వేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలని లేనిపక్షంలో రవాణా కాంట్రాక్టర్లకు కోత విధించడం జరుగుతుందని , ఈ అంశాన్ని స్పష్టంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ రవాణా శాఖ అధికారి ఆదేశించారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాలు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులకు త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టెంట్, కుర్చీలు వేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన గన్నీ బ్యాగులను నాణ్యత తీసుకునే ముందే పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. వరి పంట కొనుగోలు సమయంలో వరి రకం (సన్న, దొడ్డు), తేమ శాతం, శుభ్రం చేశారా వంటి అంశాలను పరిశీలించాలని అన్నారు. వరి పంట నాణ్యత ప్రమాణాలు మనం రిజిస్టర్ లో స్పష్టంగా రాసుకోవాలని అన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, కొనుగోలు కేంద్రాలపై వచ్చే వ్యతిరేక వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలించి, లోపాలు ఏవైనా ఉంటే సవరించుకొని సమాధానం అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, డీఎం మార్కెటింగ్ శ్రీకాంత్ , జిల్లా సహకార అధికారి శ్రీమాల, అగ్రికల్చర్ ఏ.ఓ.లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ: పట్టణానికి చెందిన వేల్పుకొండ లాస్య,ధీరన్,పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు వేల్పుకొండ మంజుల మహేందర్ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద ఘనంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి తమ పిల్లల జన్మదిన వేడుకలు జరిపించారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు వారి పుట్టినరోజు,పెళ్లిరోజు వేడుక సందర్భంగా నిరాశ్రయులకు అనాధలకు ఒక పూట ఆకలిని తీర్చాలని తీర్చే విధంగా అన్నదాన కార్యక్రమాలతో ఆకలి తీరుస్తూ మనవత్వాన్ని చాటుకుంటున్నారని ఈరోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన లాస్య ధీరన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు అంజి,కొయ్యడ రవి,పండుగ నరేష్,బింగి నరసింహులు, బొట్ల సాయి,జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంధ కుమారస్వామి,వేల్పుకొండ నర్సింహులు,బొల్లపల్లి కుమారస్వామి,సత్తయ్య,యాదగిరి,మురళి,వెంకటస్వామి సుమన్,రవి,శేఖర్ విజయ్,అజయ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



జాతీయ విద్యా దినోత్సవం శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 15 (ప్రతినిది) : విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ ఏపీజే, అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం. బసవలింగం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య ఎస్,సుధాకర్ బాబు హెచ్ సి యు మానవ వనరుల విభాగాధిపతి) మాట్లాడుతూ " భారతరత్న అబ్దుల్ కలాం జన్మదినోత్సవాన్ని జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అందుకు కారణం విద్య పట్ల ఆయనకు ఉన్న లోతైన నిబద్ధత మరియు విద్యార్థులతో ఆయనకు ఉన్న అనుబంధం.భారతదేశ 11వ రాష్ట్రపతిగా, భారత అంతరిక్ష మరియు సైనిక పరిశోధనల పురోగతికి గణనీయమైన కృషి చేసిన అత్యుత్తమ విద్యా వేత్తలలో కలాంగారు ఒకరు. భారతదేశ అణు సామర్థ్యాలకు ఆయన విశేషమైన కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, నరోత్తమ రెడ్డి, చంద్రశేఖర్, మంగ, రోజమ్మ విద్యార్థిని, విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు, శివరామకృష్ణ, విష్ణుప్రసాద్, జనార్ధన్, పాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హెర్బల్ బ్యూటీ క్లినిక్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం




ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో బోనకల్ లో కృష్ణప్రియ హెర్బల్ బ్యూటీ క్లినిక్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రోప్రైటర్ ప్రశాంతి భర్త చింత శ్రీనివాసరావు సహకారంతో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన శ్రీనివాస్ రావు కి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు వారు మొదలుపెట్టిన హెర్బల్ బ్యూటీ క్లినిక్ అభివృద్ధి కావాలని వారి పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మనసారా కోరుకున్నారు.మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి.

# వికలాంగులకుటుంబాలకు పెద్ద బిడ్డ ఈ ఎస్ఐ




ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు వైరా పోలీస్ స్టేషన్ కు ఎస్సై రూపంలో వికలాంగులకు ఓ అరుదైన సేవకుడు ఎస్సై పుష్పాల రామారావు రావటం వైరా మండల ప్రజలు చేసుకున్న ఓ వరంగా చెప్పవచ్చు. ఎస్సై ఉద్యోగ వృత్తిలో ఉంటూ కేసులు పలు అంశాలపై ఎంత ఒత్తిడి ఉన్న, వాటన్నిటిని అధికమిస్తూ వికలాంగుల కుటుంబాలకు పెద్ద బిడ్డగా పెద్దన్నయ్యగా వారి కుటుంబాలకు పలు రకాల కృత్రిమ కాళ్లు చేతులు అందజేస్తూ వారి కుటుంబ పోషణకు ఉపయోగపడే విధంగా వైరా ఎస్సై పుష్పాల రామారావు తోడ్పాటును స్పందించడంపై వైరా మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.



# ఎమ్మెల్యే గాంధీ పుట్టిన రోజున పారిశుద్ధ్య కార్మిక మహిళలకు

## చీరలను పంపిణి చేసిన కార్పొరేటర్ రాగం

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 15 (ప్రతినిది) : శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండపూర్ డివిజన్ లోని మార్థండనగర్ లో స్థానిక నాయకులు పీ.శ్రీనివాస్చౌదరి, రంజినికాంత్ కట్ల, శ్రీనివాస్, బాలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ జన్మదిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఏర్పాటు చేసిన బర్త్డే కేక్ ను కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. వీరితో పాటుగా ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, చాంద్ పాషా పాల్గొన్నారు. అనంతరం పారిశుధ్య కార్మిక మహిళలకు చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గాంధీ ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజలకు సేవలు చేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్, శారద, లక్ష్మి, మధు, సంపత్, సుశీల, గౌతమ్ యాదవ్, సాయి, భరత్ పటేల్, సాయికుమార్ చారీ, సుబ్బారెడ్డి కాలనీవాసులు, కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజును సత్కరించిన యువతేజాలు



ప్రజాగొంతుక /బంజారాహిల్స్/ అక్టోబర్ /15రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు యువ నాయకులు బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు పాటిల్ సాయితేజ,పాటిల్ అభిషేక్,కోట శరత్, గణేష్,మోసిన్ తదితరులు ఎంపీ రవిచంద్రను కలిసి జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు ఘన విజయం చేకూర్చేందుకు తమ వంతు కృషి చేస్తామని,సేవలు ఉపయోగించుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఇందుకు ఎంపీ వద్దిరాజు సానుకూలంగా స్పందిస్తూ గురువారం వివరంగా మాట్లాడుదామని వారికి చెప్పారు.


# వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బూరుగు కృష్ణారెడ్డి



చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం మందోల్ల గూడెం, తూర్పు గూడెం, సింగరాయ చెరువు సిపిఎం పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తూ రైతుల బాధలు తెలుసుకోవడం జరిగిందిజరిగిందివ్ అకాల వర్షాల కారణంగా ఆరబోసిన ధాన్యం తడిసి ముద్ద అవుతున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని సీపీమ్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ బోరెం నర్సిరెడ్డి ఉమ్మడి గ్రామ శాఖ కార్యదర్శి కొండే శ్రీశైలం గారు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శులు చప్పిడి రాఘవరెడ్డి ఇట్టబోయిన శేఖర్ బోరెం శ్రీనివాస్ రెడ్డి బోరెం శ్యామ్ సుందర్ రెడ్డి మంద బుచ్చిరెడ్డి కస్తూరి లింగస్వామి కళ్లెం రామచంద్రారెడ్డి మంద బాల్ రెడ్డి సుకంటి నర్సిరెడ్డి మంద కృష్ణారెడ్డి బోరం దయాకర్ రెడ్డి గంగాదేవి నరసింహ గోశే నరసింహ గుడిసె మల్లేశం రాములమ్మ కేతం వెంకటేశంరైతు సంఘం నాయకులు, పార్టీ సభ్యులు, కార్యకర్తలు, పలువురు రైతులు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## గాలికుంటువ్యాధినివారణ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోండి...

పశువైద్యాధికారిణీ,డాక్టర్ భువనేశ్వరి.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.జోగులాంబగద్వాలజిల్లాలోనిఇటిక్యాల,ఎర్రవల్లిమండలాలలోపశువులలో గాలికుంటు వ్యాధి నివారణటీకాల,కార్యక్రమం అక్టోబర్ 15.2025 నుండినవంబర్14.2025 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి అవకాశాన్నిఇట్టిఅవకాశాన్నిరైతులు,సద్వినీయోగంచేసుకోవాలనిఇటిక్యాలపశువైద్యాధికారిణి డాక్టర్ భువనేశ్వరి మీడియాకుతెలియజేశారు.ఈ కార్యక్రమంలోభాగంగా మండలంలో పశువైద్య సిబ్బంది 2 బృందాలుగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారనీ ఆమె తెలిపారు.అక్టోబర్15.2025,బుధ వారంనఎర్రవల్లిమండలం యాక్తాపుర%శీ% గ్రామ%శీ% లో ఉచిత గాలికుంటు వ్యాధినివారణ టీకాల కార్యక్రమం,గర్భకోశవ్యాధినివారణచికిత్స,శిబీరంనిర్వహించడం,జరిగింది.ఈ,కార్యక్రమాన్నిగద్వాలఏరియాపశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ యు.ఆర్.రమేష్,పర్యవేక్షించారు. అనంతరంఆయనమాట్లాడుతూ గాలికుంటూ వ్యాధి వచ్చిన పశువుల నోటిలో,గిట్టల మధ్యలో పుండ్లుకావటంచొంగకారటం,పశువులు,మేతతినకపోవటం,జ్వరంఉండటంవంటిలక్షణాలుకనిపిస్తాయనీడాక్టర్.రమేష్,తెలిపారు. ఈవ్యాధిసోకినపశువునుమందనుంచివేరుచేసి చికిత్సఅందంచాలనీ,ప్రతి రోజు నోటిని,గిట్టలని పోటాష్యామ్,పర్మాంగానేట్లోషన్,తోకడగాలనీవ్యాధి సోకిన పశువుకు జొన్నసంకటి,జావా,వంటివి త్రాగిచాలనీ,పాడి పశువులలో ఈ వ్యాధి వలనపాలుతగ్గిపోవటంచూడిపశువులుఈసుకపోవటం,అపుడప్పుడు మరణాలుకూడాసంభవిచటంజరుగుతుందనీకాబట్టి గాలి కుంటూవ్యాధి రాకుండా ముందుగానే టీకాలువేయించుకోవాలనిడాక్టర్.రమేష్,రైతులకువివరించటంజరిగింది.ఈకార్యక్రమంలోభాగంగాతెల్లపశువులుమరియుగేదెలకుగాలికుంటూవ్యాధినివారణటీకాలు వేయటం జరిగింది. ఈకార్యక్రమంలోఅలంపూరుఏరియాపశువైద్యశాలడాక్టర్.వెంకటనారాయణ అసిస్టెంట్ డైరెక్టర్, డాక్టర్ శంకరయ్య,డాక్టర్ వెంకటరాజు,డాక్టర్.పుష్పలత,డాక్టర్ టి ఉష , డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్.భువనేశ్వరి,డాక్టర్ సతీష్ కుమార్,డాక్టర్ మల్లేష్,మాసుమన్న,కార్తీక్,రామకృష్ణ,జయసింహ,భారతీశా,రాజేంద్ర,మురళి,దేవన్న,శ్రీరాములు,గోపాలమిత్రపశువైద్య సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సింగరేణి, గెస్ట్ హౌస్ నందు. అధికారుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం.






సత్తుపల్లి అక్టోబర్ 15, రాంబాబు:ప్రజా గొంతుకు న్యూస్ : బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తాం.అభివృద్ధి. పనులకు సింగరేణి 247. కోట్ల, రూపాయలు ఖర్చు చేసింది. సత్తుపల్లి యువతకి సింగరేణి ఆధ్వర్యం లో మెగా జాబ్ మేళా 21.వేలు మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.ఖమ్మం జిల్లా సత్తుపల్లి సింగరేణి, ఏడాది బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పూర్తి చేస్తామని, సింగరేణి సత్తుపల్లి అభివృద్ధి పనుల నిమిత్తం రూ.247. కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసిందని సింగరేణి జనరల్ మేనేజర్ షాలెం రాజు అన్నారు, బుధవారం సత్తుపల్లి సింగరేణి గెస్ట్ హౌస్ నందు సింగరేణి అధికారుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం,నిర్వహించారు. సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ప్రధాన అతిథిగా పాల్గొని సింగరేణి ఉత్పత్తి వివరాలు, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు.జనరల్ మేనేజర్ షాలెం రాజు మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 156.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటి వరకు 75.71 లక్షల టన్నుల వెలికితీత జరగిందని, తెలిపారు. అదేవిధంగా, 869 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత లక్ష్యంలో భాగంగా ఇప్పటివరకు 391 లక్షల క్యూబిక్ మీటర్లు వెలికితీసినట్లు చెప్పారు.సింగరేణి కంపెనీ భవిష్యత్‌లో నెట్ జీరో కంపెనీగా మారే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకోసం సోలార్ పవర్ జనరేషన్ పై దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం సింగరేణి సుమారు 700. మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం చేస్తోందని, దానిని తగ్గించడానికి సోలార్ పవర్ వినియోగం పెంచే ప్రయత్నం చేస్తున్నామన్నారు .ప్రస్తుతం కంపెనీ 300 మెగావాట్ల పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయగా, కొత్తగూడెం ఏరియా పరిదిలోనీ 102. మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరుగుతోందని. అదేవిధంగా, రాజస్థాన్ ప్రభుత్వం తో చర్చలు జరిపి అక్కడ కూడా పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామని తెలిపారు.అదనంగా, సింగరేణి ఓపెన్ కాస్ట్ ఏరియాలో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేస్తోన్నట్లు పేర్కొన్నారు. సత్తుపల్లి ప్రాంతంలో మట్టిలో ఖనిజాలు ఉన్నట్లు గుర్తించినందున, వాటిని ప్రాసెస్ చేసి వాటి విలువ ఆధారంగా ఇతర కంపెనీలకు అందించనున్నట్లు వివరించారు.అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడుతూ,ఇప్పటివరకు ఈ ఏడాది 26.కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని, డి ఎం ఎఫ్ టి, నిధుల ద్వారా ఇప్పటి వరకు 247 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ నిధులను మరింత పెంచే దిశగా కృషి చేస్తామని, ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతీ కోసం స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మెగా జాబ్ మేళ నిర్వహించి సుమారు 21.వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఉన్నట్లు సింగరేణి తరపున మెగా జాబ్ మేళా త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు జనరల్ మేనేజర్ షాలెం రాజు ప్రకటించారు, ఈ సమావేశంలో కిష్టారం ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ ఎం .వి.నరసింహారావు, జేవిఆర్ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్వీఆర్ ప్రహ్లాద్, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ, అడిషనల్ జనరల్ మేనేజర్ సివిల్ సి హెచ్ రామకృష్ణ, ఎస్ ఓ టు జి ఎం,బి కోటిరెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ జేవిఆర్ సి హెచ్పి కె.సోమశేఖర రావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ పర్సనల్ బి మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తౌర్య, కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ పి అభిలాష్, వెల్ఫేర్ ఆఫీసర్ కే శ్రీనివాస్, దేవదాస్, జెవిఆర్ఓసి సిహెచ్పి పీ. డి కావ్య, సత్తుపల్లి డివిజన్ మండల విలేకరులు తదితరులు పాల్గొన్నారు.



## ఊరు చెరువును సందర్శించిన బీజేపి నాయకులు

చౌటుప్పల్: ( ప్రజా గొంతుక న్యూస్) భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని చౌటుప్పల ఊర చెరువు నీ పూర బిజెపి ప్రముఖులు సందర్శించడం జరిగింది ఈ యొక్క వర్షాకాలంలో లక్కారం చెరువు నిండి అలుగు ద్వారా చౌటుప్పల ఊర చెరువులోకి వర్షపు నీరు వచ్చి ఊర చెరువు నిండితే చౌటుప్పల పుర ప్రజలకు దహన సంస్కారాలకు సంబంధించినటువంటి స్థలం మునిగిపోయే అవకాశం ఉన్నందున స్థానిక అధికారులు కల్పించుకొని ప్రజలకు దహన సంస్కారాలకు శాశ్వత పరిష్కారం చూపెట్టగలరని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు చౌటుప్పల ప్రజల తోటి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నాం.అదేవిధంగా చౌటుప్పల ఊర చెరువు నిండి అలుగు పోస్తే వలిగొండ రోడ్డులో గల ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాల వలన బ్యాక్ వాటర్ పెరిగి చౌటుప్పల్ ప్రజలకు ప్రమాదం పొంచి ఉన్నందున ఆ యొక్క అక్రమ కట్టడాలను నిలుపుదల చేసి ప్రభుత్వ స్థలాన్ని రక్షించవలసిందిగా భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ యొక్క కార్యక్రమంలో పుర అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య మున్సిపల్ సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి మున్సిపల్ మాజీ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య యాదవ్ మారగోని గణేష్ బూత్ అధ్యక్షులు పాశం భరత్ ఎర్రగొని సత్యనారాయణ గుండె పల్లి వెంకటరెడ్డి పబ్బు నాగరాజు బి. మనోజ్ %ఎష్ట్ర%. జగన్ తదితరులు పాల్గొన్నారు




## శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు బి.యన్.రెడ్డి పేరు నామకరణం చేయాలి

న్యాయవాదుల ఆధ్వర్యంలో ధర్నా ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్ తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే, బి.యన్ రెడ్డి విగ్రహం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాంసాగర్ కాలువ ద్వారా రైతులకు సాగునీరు రావాలని బి.యన్.రెడ్డి ఎంతో తపించేవాడని 1996 సంవత్సరంలో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా శ్రీరామ్ సాగర్ రెండో దశ కాల్వకు శంకుస్థాపన చేసిన ఘనత భీమిరెడ్డి నరసింహారెడ్డి కి దక్కిందన్నారు. కార్యక్రమంలో ఎం సి పిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, న్యాయవాదులు కొంపెల్లి లింగయ్య, చిరంజీవి, వెంకటరెడ్డి, నల్లగుంట్ల అయోధ్య, తదితరులు పాల్గొన్నారు



## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

జాతీయ విద్యా దినోత్సవం శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 15 (ప్రజాగొంతుక) : విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ ఏపీజే.అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం. బసవలింగం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య ఎస్.సుధాకర్ బాబు హెచ్ సి యు మానవ వనరుల విభాగాధిపతి) మాట్లాడుతూ " భారతరత్న అబ్దుల్ కలాం జన్మదినోత్సవాన్ని జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అందుకు కారణం విద్య పట్ల ఆయనకు ఉన్న లోతైన నిబద్దత మరియు విద్యార్థులతో ఆయనకు ఉన్న అనుబంధం.భారతదేశ 11వ రాష్ట్రపతిగా, భారత అంతరిక్ష మరియు సైనిక పరిశోధనల పురోగతికి గణనీయమైన కృషి చేసిన అత్యుత్తమ విద్యా వేత్తలలో కలాంగారు ఒకరు. భారతదేశ అణు సామర్థ్యాలకు ఆయన విశేషమైన కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, నరోత్తమ రెడ్డి, చంద్రశేఖర్, మంగ, రోజమ్మ విద్యార్థిని, విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు, శివరామకృష్ణ, విష్ణుప్రసాద్, జనార్ధన్, పాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం16 అక్టోబర్2025



## ఎమ్మెల్యే గాంధీ జన్మదినం సందర్భంగా....

ఆసుపత్రిలో పండ్లు పంపిణి చేసిన బలరాం యాదవ్ శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 15 (ప్రజాగొంతుక ) : శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ జన్మదిన సందర్భంగా బుధవారం కొండాపూర్ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్ల బలరామ్ యాదవ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా బలరాం యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ చంద్ర కృష్ణ, రమేష్ యాదవ్, అవదీష్, నారాయణ, సన్నీ యాదవ్, నాగరాజు, రేపల్లె అశోక్, నరసింహ, ప్రేమ్ సాయి, సంజు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గాంధీ పుట్టిన రోజున పారిశుధ్య కార్మిక మహిళలకు

### చీరలను పంపిణి చేసిన కార్పొరేటర్ రాగం

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 15 (ప్రజాగొంతుక ) : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదినం పురస్కరిన్చుకొని కొండపూర్ డివిజన్ లోని మార్తాండ్ నగర్ స్థానిక నాయకులు పీ.శ్రీనివాస్ చౌదరి, రజనీకాంత్, కట్ల, శ్రీనివాస్, బాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, చాంద్ పాషా లతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పారిశుధ్య కార్మిక మహిళలకు చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గాంధీ ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజలకు సేవలు చేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్, శారద, లక్ష్మి, మధు, సంపత్, సుశీల, గౌతమ్ యాదవ్, సాయి, భరత్ పటేల్, సాయికుమార్ చారీ, సుబ్బారెడ్డి కాలనీవాసులు, కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో ఈరోజు భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా చేశారు ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ప్రిన్సిపాల్ మంజుల గారు మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే కలాం భారతదేశానికి గొప్ప శాస్త్రవేత్త ఇంజనీర్ మరియు పదకొండవ రాష్ట్రపతి ఆయనను మిస్సెల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పిలుస్తారు జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఉన్న మీ కలలను నెరవేర్చుకోవాలని అన్నారు ఆయన ఆలోచనలు ఇప్పటికీ యువతరాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు స్ఫూర్తినిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## బహుముఖ విస్తరణతోనే సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్!



100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంపై విశ్రాంత అధికారులతో మేథోమథనం ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 15/, కొత్తగూడెం : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చరిత్రలో తొలిసారిగా, సంస్థ ఉజ్వల భవిష్యత్తు కోసం విశ్రాంత ఉన్నతాధికారులతో యాజమాన్యం మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించింది. సంస్థను కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా, బహుముఖ విస్తరణతోనే సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్తు ఉంటుందని ఈ సమావేశంలో పాల్గొన్న విశ్రాంత అధికారులు అభిప్రాయపడ్డారు.సీఎండీ ఎన్. బలరామ్ ఆదేశాల మేరకు కార్యక్రమంసింగరేణి భవిష్యత్తులో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 100 మిలియన్ టన్నుల దిశగా తీసుకెళ్లడానికి అవసరమైన వ్యూహాలపై చర్చించేందుకు సీఎండీ ఎన్. బలరామ్ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్పొరేట్ పరిధిలోని జనరల్ మేనేజర్లతో పాటు డైరెక్టర్లు మరియు పదవీవిరమణ పొందిన డైరెక్టర్ల సమక్షంలో కొత్తగూడెం ఇల్లందు క్లబ్‌లో జీఎం (సీపీపీ) ఎ. మనోహర్ అధ్యక్షతన ఈ మేథోమథనం జరిగింది.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న సీఎండీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ, బొగ్గు రంగంలో ఉన్న తీవ్ర పోటీని తట్టుకొని భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలంటే, ఇతర రంగాల్లోకి విస్తరించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కంపెనీ అభివృద్ధికి విశ్రాంత డైరెక్టర్లు, జనరల్ మేనేజర్ల అనుభవాలు, అమూల్యమైన సలహాలు కీలకమని, వాటిని అందించాలని ఆయన కోరారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ సంస్థలో భూగర్భ, ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి, థర్మల్ మరియు సౌర విద్యుత్ ఉత్పత్తి గురించి, సింగరేణి భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించారు.అనంతరం, పదవీ విరమణ పొందిన మాజీ డైరెక్టర్లు మాట్లాడుతూ, సింగరేణి 100 మిలియన్ టన్నుల స్థిరమైన లక్ష్య సాధన కోసం, బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి లోతుగా చర్చించారు. సంస్థ మనుగడకు కేవలం బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా, ఇతర రంగాలలో అడుగుపెట్టాల్సిన ఆవశ్యకతను గురించి డైరెక్టర్లు, అధికారులకు వివరించారు.సమావేశంలో సంస్థ డైరెక్టర్లు (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, (పి%ు%పి) కె. వెంకటేశ్వర్లు, (పా) గౌతమ్ పోట్రు, (ఈ%ు%ఎం) ఎం. తిరుమల రావు, అడ్వైజర్ మినిస్ట్రీ ఆఫ్ కోల్ బి. వీరా రెడ్డి, రిటైర్డ్ డైరెక్టర్లు డి.ఎల్.ఆర్. ప్రసాద్, బి. రమేష్ కుమార్, ఏ. మనోహర్ రావు, ఏ. భాస్కర్ రావు, వి. బాల కోటి రెడ్డి, రిటైర్డ్ జనరల్ మేనేజర్లు బి.సి.కె. రెడ్డి, కె. గురవయ్య, కె.వి. సీతారామ రావు, జీఎం (సీపీపీ) ఎ. మనోహర్, కార్పొరేట్ పరిధిలోని అన్ని శాఖల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.


## బీసీ ల ఐక్యతను చాటేలా ఈ నెల 18 న జనగామ జిల్లా బంద్



ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ: బీసీ ల ఐక్యతను చాటేలా ఈ నెల 18 న జనగామ జిల్లా బంద్ తలపెట్టాలని బీసీ జేఏసీ నాయకులు అన్నారు.జిల్లాలోని కురుమ కమ్యూనిటీ హాల్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌పై హైకోర్టు విధించిన స్టేను తీవ్రంగా ఖండిస్తూ,వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఏకగ్రీవంగా పలు తీర్మానాలు ఆమోదించారు.ఈ సమావేశానికి జాయ మల్లేష్ (కురుమ),పండుగ హరీష్ ముదిరాజ్ సభాధ్యక్షత వహించారు.సమావేశానికి బీసీ జేఏసీ కన్వీనర్‌గా సేవెల్లి సంపత్ (కురుమ)ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.సేవెల్లి సంపత్ మాట్లాడుతూ అక్టోబర్ 18న జరగబోయే బీసీ బంద్‌కు అన్ని వ్యాపార సంస్థలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని,అదేవిధంగా విద్యా సంస్థలు పూర్తిస్థాయిలో మూసివేయాలని కోరారు.బీసీల హక్కులను కాపాడుకునే దిశగా రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమం కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.జనాభా దామాషా ప్రకారం బీసీ లకు అందాల్సిన వాటా అందడం లేదని అగ్ర వర్ణాల నాయకులు బీసీ లను అణగదొక్కుతున్నారని,ఇప్పటికైనా బీసీ లు ఐక్యతను చాటిచెప్పాలన్నారు.సమావేశంలో ప్రముఖ బీసీ జేఏసీ నాయకులు దూడల సిద్దయ్య గౌడ్,డాక్టర్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్,సాదిక్ అలీ,జిల్లా జెఏసి కన్వీనర్ మంగళంపల్లి రాజు,ప్రశాంత్ యాదవ్,మరియు బీసీ సంక్షేమ సంఘం జేఏసీ నాయకుడు పండుగ హరీష్ ముదిరాజ్ మాట్లాడారు.హైకోర్టు స్టేను తక్షణమే రద్దు చేయాలని,బీసీలకు తగిన న్యాయం జరగాలని నాయకులు డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ పిలుపునిచ్చిన అక్టోబర్ 18 బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ,జనగాం జిల్లాలో కూడా బంద్‌ను విజయవంతంగా అమలు చేయాలని సమావేశం నిర్ణయించింది.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా చిక్కుడు బాలయ్య ముదిరాజ్ (రాష్ట్ర కార్మిక శాఖ అధ్యక్షులు),రామేశ్వర్ చారి, చౌదర్పల్లి చంద్రశేఖర్,ధర్మపురి శ్రీనివాస్,పిట్టల రజనీకాంత్, బోళ్ల రాజ్ కుమార్,నీల సాంబరాజు,మారబోయిన శ్రీనివాస్,ఎన్.మహేందర్, సత్యం శ్రీనివాస్,శ్రీనివాస్,కే. రాజు,బండ చంద్రమౌళి,ఎం. సత్తయ్య,శ్రీనివాస్ నరసింహులు,సమ్మయ్య యాదవ్,కే.అవినాష్,మదన్, చింతకింది మల్లేష్,బోళ్ల సంపత్ యాదవ్,పూర్ణచందర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులు శ్రద్ధ వహించాలి...

### పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా పాడి రైతులు శ్రద్ధ వహించాలని బచ్చన్నపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం నాగప్రసాద్ అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఆవులకు,గేదెలకు సుమారు 395 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ15వ తేదీ నుంచి వచ్చే నెల 14 వరకు అన్ని గ్రామాల్లో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లోకి వచ్చే పశు వైద్య సిబ్బందికి సహకరించి, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి ఎం శ్రీధర్ బాబు, ఎండి నజీరుద్దీన్, లైవ్ స్టాక్ అసిస్టెంట్, గోపాల మిత్రులు, వై ఆంజనేయులు ఈ.రాజు తదితరులు పాల్గొన్నారు.